Regd No H.NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 9 1 76

సిమెంటురేకులు, సిమెంటుపైపులు
ఫిట్టింగ్సు, జింకురేకులు వగైరా
నెల్లూరుధరలకు విక్రయించువారు

ప్రగతి ట్రేడర్సు
రాజవీధి - గూడూరు

శుభోదయం

ప్రచురణకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 2

నెల్లూరు శేషమహల్‌లో
పేములవాడ భీమకవి
రోజూ 4 ఆటలు
రంగమహల్‌లో
13-1-76 నుండి ఉదయం ఆటలో
ప్రారంభం.
"శారద"
శోభన్‌బాబు, శారద


నెల్లూరులో హరేకృష్ణ భక్తబృందం



హరేకృష్ణ నామ సంకీర్తనంలో పొల్గుమరచిన పాశ్చాత్య భక్తులు.
ఇందులో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశీయులున్నారు.

"కాషాయాంబరధారులు, ముండనశిరస్కులూ అయిన పాశ్చాత్యులు ఈ వేదభూమికి దిగుమతై మన ఎదుట 'హరేకృష్ణా హరేరామా' అని భజనలుచేస్తుంటే, మనమంతా ముందర కుప్పిగంతులు వేస్తున్నట్లుంది; తాతకు దగ్గులు నేర్పుతున్నట్లుంది. దీన్ని పాశ్చాత్యసంస్కృతి పరిణామదశలో ఒక మజిలీగా తీసుకోవాల్నో, లేక భారతీయ భక్తివేదాంతతత్వ విశిష్టత అనుకోవాల్నో, లేదా ఆధ్యాత్మిక రంగంలో మన దివాలాకోరుతనం అనాల్నో-ఎట్లా భావించినా, ఏ విధంగా స్వీకరించినా, ఈ దేశంలో పుట్టిపెరిగి, ఈజాతి జీవనంలో లీనమైపోయిన భక్తితత్వం, ఆధ్యాత్మికచింతన పాశ్చాత్య దేశాలకు ఎగుమతై, మళ్ళీ సరికొత్తగా మనకు సరఫరా అవుతూంది. ఈ పిలకదొరలను చూచి మనం మంత్రముగ్ధులమవుతున్నాం; వ్యామోహితులమవుతున్నాం; విపరీతంగా ఆకర్షితులమవుతున్నాం. మన నుంచి నేర్చుకొన్న పాఠాలు మనకే అప్పగిస్తుంటే, కొత్తపాఠం విన్నంత ఆసక్తి కనబరుస్తున్నాం. దీన్ని భక్తి అనాల్నో, మోజు అనాల్నో అర్థంకావడంలేదు; మనం ముందుకు వెళ్తున్నామో, వెనక్కి నడుస్తున్నామో

—కొరవ 6 ఎ పేజీలో



5/6 H.P. ISI 7/8H.P.

తయారుచేయువారు:
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్

BATLIBOI

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
బాట్లిబాయ్ & కంపెనీ, ప్రై. లి.
మద్రాసు-600001.

భారతదేశంలోనేకాక విదేశాలలోకూడా అత్యధిక రైతులు అభిమానించే
బాట్లిబాయ్ అండ్ కంపెనీవారి
ఫీల్డు మార్షల్
ఆయిలు - ఇంజన్లు
అధికమన్నికకు పేరెన్నికగన్న వి.మాటిమాటికీ రీప్లేస్‌మెంట్
అవసరములేనిది "ఫీల్డు మార్షల్" ఆయిల్ ఇంజన్
బాట్లిబాయ్ కంపెనీవారి మోటారు పంపుసెట్లు, ఇతర రకములకు
నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్:
జనతా ఇంజనీరింగ్ కంపెనీ
15/201 బృందావనం - నెల్లూరు-524001.
ఫోన్: 877.

పండిత సన్మానము



25-12-75 తేది మాలవీయ జయంతి సందర్భంగా మహిళాభ్యుదయ కార్యకర్త ఊటుకూరి వెంకటమ్మ బహ్మాశాస్త్రి నెల్లూరులో సన్మానించిన పండితులు— వరుసగా: పి. యం. కృష్ణస్వామి, కె. ఎస్. రామానుజాచార్యులు, అనుమల కృష్ణమూర్తి (ప్రిన్సిపాల్, వర్ధమాన జూ. కాలేజి), సన్మానకర్త ఊరవిండి, ఆర్. సుబ్బారెడ్డి (ప్రిన్సిపాల్, వి ఆర్. కాలేజి), ఉడాలి సుబ్బరామశాస్త్రి (ప్రిన్సిపాల్, వేదసంస్కృత కళాశాల), పోలూరు హనుమజ్జానకి రామశర్మ, మోదర్ల రామకృష్ణయ్య, మరుపూరు కోదండరామరెడ్డి.

FOR BETTER PAINTING

SELECT

Allied Paints

Our Famous **7 HILLS** and Popular **STARS**

are your better choices

ALLIED PAINTS

TRUNK ROAD — NELLORE



హర్ష

T.25 AI

రష్యావారి సాంకేతిక సహకారంతో డి. టి. 14-బి నమూనాతో అన్నిరకముల వ్యవసాయ పనులు చేసేందుకు వీలుగా తయారుచేయబడినది.

వివరములకు:

గ్రామ్సు: ఓం. ఫోన్: 1032

లతా ట్రాక్టర్ వర్క్సు

జేమ్సుగార్డన్ :: నెల్లూరు-2

అథరైజ్డు డీలర్లు:

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

సూర్యారావుపేట రోడ్, విజయవాడ-2

జమీన్ రైతు

శ్రీ రాక్షస పుష్య శుద్ధ నవమి

9-1-1976 శుక్రవారం

విషాద సంఘటన

దాస్నాలా బొగ్గుగనిలో జరిగిన విషాద సంఘటన తలచుకుంటే గుండె బండబారిపోతుంది; హృదయం కలత చెందుతుంది; కళ్ళు చెమ్మగిల్లుతాయి.

డిసెంబరు 27 తేది దాదాపు నాలుగువందల మంది కార్మికులు గనిలోకి పోయారు; కొంతమంది 450 అడుగుల లోతులో, మరికొంతమంది 950 అడుగుల లోతులో పనిచేస్తున్నారు. మధ్యాహ్నమయ్యేసరికి పక్కనున్న పాడుబడిన గనిలోని నీరు ఈ గనిలోకి త్రోసుకవచ్చింది; గని జలమయమైపోయింది. కార్మికులు ఆ జల ప్రళయంలో దిక్కుకొనిపోయారు. ఆను ఇనుపటోపీలు తప్ప, ఇంకేమీ కనపడలేదట. తమ భర్తలకోసం భార్యలు, బిడ్డలకోసం తల్లిదండ్రులు, తమ ఆప్తులకోసం బంధుమిత్రులు నిద్రాహారాలుమాని గని గట్టుపై కూర్చొని చేస్తున్న విలాపాలతో ఆ ప్రాంతం ప్రతిధ్వనించి పోతున్నది; శోకంతో దీకట్టుకుమ్మిపోయింది. గనిలో ప్రవేశించిన నీటి ప్రమాణం సామాన్యమైందికాదు; పదకోటుల గాలన్లు వుంటుందని అంచనా. అంటే అదొక సముద్రమనే అనుకోవచ్చు. దానిని తోడివేయడం, అందులో దిక్కుకున్న కార్మికుల ప్రాణాలు రక్షించడం సాధ్యమైనపనికాదు. అయినా ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తున్నది; కొన్నిప్రాణాలైనా రక్షిద్దామనే ఆతురతతో ప్రమాదం సంభవించిన వుత్తరక్షణంనుండి శక్తివంతమైన పంపులతో నీరు తోడిస్తున్నది. రష్యా, పోలెండుదేశాలు ఆపద్బంధువులుగా తమవద్దవున్న నీరుతోడే పంపులు తెచ్చి పనిచేస్తున్నవి. అహోరాత్రులు తోడుతున్నా ఇంకా సగంనీరు తోడబడలేదు; ఈ విధంగానే తోడితే గనిలోని నీరంతా బయటపడడానికి యింకా ఐదారు రోజులు పట్టవచ్చునంటారు. అంటే ప్రమాదం జరిగినప్పటినుండి గనిలోని నీరు పూర్తిగా బయటపడడానికి దాదాపు ఇరవై రోజులవుతుందన్న మాట. ఇన్ని రోజులు ప్రమాదంలో దిక్కుకున్న కార్మికులు జీవించివుండడం సాధ్యమా? గనిలోనీరు ప్రవేశించడంతో మట్టి, బొగ్గు నుసి అడుగున పేరుకొని పోయింది. ఆ పరిస్థితిలో అందులో సమాధికాకుండా ప్రాణాలు దక్కించుకొనే అవకాశముందా? భగవదేచ్ఛ తప్ప, మానవ వూహకు అటువంటి శుభ పరిణామం అందడంలేదు.

పాడుబడిన గనిమధ్య, ప్రమాదం సంభవించిన గని మధ్య ఎనభై అడుగుల వెడల్పు గడ్డ వుందట; అంతేకాదు, ఒక గోడకూడా కట్టబడి వుందట. అయినా అవి దిగబడిపోసుకొని ఈ గనిలోని నీరు ప్రవేశించిందంటే, ఇది వైపరీత్యమనే అనుకోవాలి. బొగ్గుగనుల్లో ప్రమాదాలు సహజం. అయినా ఒక్కసారిగా ఒక్క గనిలో యింతమంది భూసాపితంకావడమనేది అసాధారణమైన విషయం. ఈ సంవత్సరం ఈ దాస్నాలా ప్రమాదం కాక, ఇతర గనుల ప్రమాదాల్లో 277 మంది దుర్మరణంపాలయ్యారు. ఇప్పుడు దాస్నాలలోదిక్కుకున్న 400మందికూడా విగతజీవులై వుంటారనుకుంటే, 1975 ఒక్క సంవత్సరంలోనే దాదాపు ఏడు వందలమంది బొగ్గుగనుల్లో సమాధి అయినారన్నమాట. మనదేశంలోనేకాదు ప్రపంచంలోనే యింత ఘోరమైనసంఘటన లేదేమోననిపిస్తుంది.

దాస్నాలా ప్రమాద కారణాలనుగూర్చి ప్రభుత్వం విచారణ జరుపుతుంది. అభాగ్యులైన కార్మికకుటుంబాలకు అన్ని విధాలా సహాయంచేస్తున్నది. తమఆప్తుల విషాద మరణపు శాశ్వతశోకం తప్ప, వారి కుటుంబీకులకు ఎటువంటి లోటూ ప్రభుత్వం రానివ్వకపోవచ్చు. కాని ఎంత ధనమిచ్చినా, ఎంత సహాయం చేసినా ఎన్నటికీ మనిషితో సమానం కాదుగదా! అందువల్ల గనుల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయడం అవసరం. ఒకగని మూతవేయవలసివచ్చినా వెనుదీయకూడదుకాని, ఒకకార్మికుని ప్రాణం బలికాకూడదు. దాస్నాలా ప్రమాదపు శవపరీక్షకాదు ముఖ్యం; భవిష్యత్తులో యిటువంటి ఘోరప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవడం ముఖ్యం.

బ్రతుకుతెరువుకు పోయి ప్రాణాలే ధారబోసుకున్న దాస్నాలా బొగ్గుగనికార్మికుల కుటుంబాలను ఏ సాంత్వనవచనాలు ఓదార్చగలుగుతాయి? దేశంయావత్తు వారికి సానుభూతిని తెల్పుతున్నది; మృతుల ఆత్మశాంతికి ప్రార్థిస్తున్నది.

——

జనవాణి

కామర్స్ కోర్సు— కొత్త నిబంధన

సైన్సు గ్రూపుతో ఇంటర్ పాసయ్యే విద్యార్థులను కామర్సు కోర్సుకు అనర్హులుగా నిర్ణయించి, పై విద్యాసంవత్సరం నుండి కొత్తనిబంధనను అమలు చేయబోతుంది ఎస్. వి. యూనివర్సిటీ ఇప్పటిదాకా ఇంటర్ సైన్సు విద్యార్థులు ఆర్ట్సులో ఏ డిగ్రీకోర్సులోనైనా చేరడానికి అభ్యంతరం వుండేదికాదు. సైన్సుపట్ల అభిరుచి వుంటే, మోజుతో ఇంటర్‌లో ఆగ్రూపు తీసుకొంటుంటారు. రెండేళ్ళు పూర్తయ్యేసరికి అందులోని సాధకబాధకాలు అవగాహనకు వచ్చి, సైన్సును వదలి ఆర్ట్సును ఆశ్రయించాలనుకోవడం సహజంగా జరుగుతూంది. అట్లాంటివారు యింకపైన బి. ఎ. లో చేరవచ్చుకానీ, బి. కాం. కు అనర్హులని యూనివర్సిటీ నిర్ణయించింది.

ఇది విద్యార్థులకు చాలా బాధాకరం; వారి భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు! దేశం త్వరితగతిలో అభివృద్ధికావాలంటే కామర్సు విద్యావిధానాన్ని ప్రోత్సహించాలని విద్యావేత్తలంటున్నారు. కాని మన యూనివర్సిటీ మాత్రం ఈ కొత్త నిబంధనల్తో ఆటంకాలు ఏర్పరుస్తూవుంది. దీనివల్ల కలిగే మేలేమిటో అర్థం కావడంలేదు.

నెల్లూరు —జి. వి. కె. శ్రీనివాసన్

★

ఎండమావులేనా?

రోజూ ఏదో ఒక శంకుస్థాపన వార్త వింటున్నాము; సమూనా చిత్రాలు చూస్తూనేవున్నాము. కానీ కార్యరూపానికి వచ్చేవి చాలాకొద్దిగా వుంటున్నాయి.

1968 జూలై 19 తేది జమీన్‌రైతులో 'పెదవుత్తేరు హైస్కూలుకు లక్షరూపాయల భవనం' అని వార్త వచ్చింది. కోటి రూపాయల్తో కోవూరులో చక్కెరఫ్యాక్టరీ అని మరొక వార్త విన్నాం. సూదూరులో

—కొరవ 6 వ పేజీలో

యోగ్యమైన పాలకపక్షం- యోగ్యమైన ప్రతిపక్షం ★

సోషలిస్టు ప్రజాస్వామ్య లక్షణం!

□□ చుండి జగన్నాథం □□

కాంగ్రెస్ మహాసభ నిర్ణయాల సారాంశం? ఎమర్జన్సీ ఇంతలో పోదు. కార్మికులకు పరిశ్రమలలో భాగస్వామ్యంతో సహా 20 అంశాల కార్యక్రమాన్ని తీవ్రంగా అమలుపరచవలెను. కాంగ్రెస్ మహాసంస్థలో ఎన్నికలు జరగవు- అవి నిరవధికంగా నిలుపుచేయబడినవి. రాజ్యాంగాన్ని సవరిస్తారు, కాని, అలాగా దేశంలో చర్చ జరుగుతుంది.

ఇకపై కర్తవ్యం? పార్టీలన్నిటి సమావేశం జరిపింది, అందులో పార్టీల పరస్పర సంబంధాలు, పార్టీలు ప్రజలపట్ల అవలంబించవలసిన నడవడి ఒక సమన్వయ సమితిద్వారా నిర్ణయం కాబోతున్నది. అది శుభపరిణామం. అప్పుడు ఎమర్జన్సీ పోతుంది 20 అంశాల కార్యక్రమంలో అందరు సహకరిస్తారు. కాంగ్రెస్ సంస్థకు ఎన్నికలు జరపక, పైనుంచి దిట్టమైన వారిని రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామ శాఖలకు నిర్వాహకులుగా నియమిస్తే, ఆ సంస్థకొక రూపం వస్తుంది ఇప్పటి రాజ్యాంగం ఎట్లాగూ సరిపోదు. కొన్ని మార్పులు, చేర్పులు చేసి ప్రజాస్వామ్యానికి మరింత ఉపయోగకరంగా చేస్తారు. ఏది చేసినా, పార్టీలన్నీ కలిసి చేస్తాయిగదా!

. . .

ప్రజాస్వామిక సోషలిజం మన మార్గమని ప్రధానమంత్రి మళ్ళీ పలికింది. అందరికీ అవాక్యం అమోదయోగ్యం, నిస్సంశయంగా. యోగ్యమైన పరిపాలక పక్షం, యోగ్యమైన ప్రతిపక్షం సోషలిస్టు ప్రజాస్వామ్య లక్షణం. ఒకటి ఏర్పడివున్నది. రెండవది ఏర్పడబోతున్నది.

రెంటి స్వరూప స్వభావాలు ఒకచే కావచ్చు. ఒకదానితో ప్రజలకు తృప్తి కలిగినప్పుడు, రెండవది పాలిస్తుంది. అమెరికాలో రెండూ కాపిటలిస్టు పార్టీలే ఇక్కడ రెండూ సోషలిస్టు పార్టీలుగానే వుంటవి. ఇతర సోషలిస్టు ప్రజాస్వామిక దేశాలలో సోషలిస్టు-సోషలిస్టేతర పార్టీలు వుంటున్నవి-వున్నా, ప్రజలు సోషలిస్టు మార్గాన్నే బలపరుస్తున్నారు. క్రమేపీ, కమ్యూనిస్టు పార్టీలు పాలించే దేశాలలో రెండు కమ్యూనిస్టు పార్టీలు రావచ్చును. ఒకటి పరిపాలనలో వుంటుంది, ఒకటి ప్రతిపక్షంలో వుంటుంది. ఏ పార్టీ పవర్‌లోకి వచ్చినా, కమ్యూనిస్టుపార్టీ మార్గం భద్రంగా వుంటుంది. అందువలన, ఒకే తత్వంగల రెండుపార్టీలు దేశంలో వుంటే దోషం ఏమీలేదు.

మన దేశంలో రెండు సోషలిస్టుపార్టీలు కాక ఒక కన్సర్వెటివ్ పార్టీకూడా వుంటే మంచిదే. అప్పుడు ప్రజలకు కన్సర్వెటివ్ తత్వానికీ, సోషలిస్టు తత్వానికీ భేదం తెలుస్తుంది. కాని, మన రాజ్యాంగాన్ని సోషలిజమే కావాలనే రీతిగా మనం దిద్దుకుంటే, సోషలిస్టు పార్టీలే వుండడం సబబు. ఇతర పార్టీలకు తావులేదు.

ఆటువంటప్పుడు ఒక్కటే సోషలిస్టు పార్టీ వుంటే, ఆ పార్టీ నియంతృత్వమే చలామణి అవుతుంది. దీనికి విరుగుడు రెండవ సోషలిస్టుపార్టీ.

అనేకపార్టీలుండే పద్ధతినే పశ్చిమ యూరోప్‌దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు కోర్తున్నవి. ఆ పార్టీలు ఆదేశాలలో పవర్‌లోకి వచ్చినా, ఇతరపార్టీలు వుండరాదని శాసించవు. ప్రజల అభీష్టమే ఆయా పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది. తమకార్యక్రమాన్ని ప్రజలు అధికసంఖ్యాకంగా అమోదించారు గనక పవర్‌లో వున్నపుడు దానిని అమలుజరపడానికి ఆటంకం వుండదు. పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ నడవడిని ఈ పార్టీలు ఆమోదించలేవు.

. . .

సర్వోదయం ఇప్పుడేమంటుంది? ఇప్పటికి రెండువక్షాలుగా వున్నది. ఒకటి కేవలం సుమతిశతకం. రెండవది సంపూర్ణ సామాజిక పరివర్తనసుకోరే రాజకీయ శక్తి. దేశంలో రెండవ సోషలిస్టుపార్టీ ఏర్పడినపుడు దానికి వీరే ముఖ్యనిర్వాహకులవుతారు.

. . .

కమ్యూనిజం ఏమంటుంది? అంతరంగికంగా వచ్చిన చీలికలికపోవు. 20 అంశాలకు కాంగ్రెసును మెచ్చుకన్నా, ప్రజల ఉద్యమాల ద్వారానే భూమి సేకరించబడుతుందిగాని, బుద్ధిపూర్వకంగా భూస్వాములు ఇచ్చేది కల్ల అని తీర్మానించింది, అందుకై పూనుకున్నది.

యూత్ కాంగ్రెస్ పశ్చిమ బంగాళంలో వ్యాధిని అరికట్టులలో, సంజయగాంధీ సహాయంతో మొకలవంటి నాయకులను సమకూర్చుకున్నది. తమ పదవీ స్వీకార ప్రారంభోపన్యాసంలోనే వారు తమ రాష్ట్రంలోని కమ్యూనిస్టుపార్టీ యువజన శాఖపై ధ్వజమెత్తినారు. తమకు సాయపడితే మంచిదేగాని, తమపై అధికార్ని వ్యవహరిస్తే అంగీకరించేది లేదన్నారు.

కార్మికుల విషయంలో, సామాన్య కర్షకుల విషయంలో, వ్యవసాయపు కూలీల విషయంలో, గుత్తపెట్టుబడుదారులపై దండెత్తేవిషయంలో కమ్యూనిస్టుపార్టీ ఇక తీవ్రమైన పోరాటాలకు దిగేటట్టున్నది అమిత నెమ్మదిగా 20 అంశాల అమలు జరుగుతున్నందుకు అపార్టీ అమితంగా ఆందోళనచెందుతున్నది. తమ తీవ్రమైన

—తరువాత 8 వ పేజీలో

మనఇంటి పండుగలు ప్రబంధయుగంలో పరిభ్రమించాయి!

నెల్లూరులో సాహిత్య, నాటక సప్తాహాలు

★★ ఒక సమీక్ష ★★

లలితకళాభారతి రజతానికి సాహిత్య, నాటక రంగాల రెండు దశాబ్దాలనే తోరణాలను పూనింది. వారంరోజుల టౌన్ హాల్లో సప్తాహస్వాగతించి, ఒక్కదెబ్బ రెండు పిట్టల్ని కొట్టినట్లు, తన పదవులకు సార్థకత సాధించుకొని ధన్యుడయ్యాడు శ్రీ బడి గురవారెడ్డి. ఇంతదాకా మననెల్లూరియుల్లో ఉత్సవమైపోయిన నాటక సాహిత్య చైతన్యం ఇప్పుడున్నట్లుండి ఈ తిరునాళ్ళవల్ల దిగిరిందని భావిస్తే, అంతకంటే భ్రాంతి మరొకటుండదుకాని, మొత్తమ్మీద ఈ 'మనయింటి పండుగలు' మంచి కాలక్షేపంగానే జరిగాయి పైగా రెండు మూడు మంచి సాహిత్యోపన్యాసాలు వినగల్గాము, కొన్ని మంచినాటకాలు చూడగల్గాము అనే తృప్తిని మిగిల్చాయి.

అరవయ్యేళ్ళ వృద్ధ వర్ధమానసమాజం యిప్పుడిప్పుడే 'వైతాళిక వైజయంతి'వంటి సాహిత్య కార్యక్రమాలతో ... యుగంలోకి తొంగిచూడగల్గుతున్నా, నిన్నమొన్న పుట్టిన ఈలలితకళాభారతి మటుకు ఇంకా ఆ ప్రబంధయుగానికి, ఆ ప్రబంధనాయికా నాయకుల వచ్చిశృంగార కేళీవిలాస వర్ణనాదులకే పరిమితమైపోయి లొట్టలేసుకోవడం కొంత నిరాశను కల్గించింది. ఈ సప్తాహంలో ఐదు ప్రబంధ కావ్యాలమీద ఉపన్యాస విన్యాసాలు జరిగాయి. వక్తామన్న ఉపన్యాసకులు రాకపోయినా (పుట్టపర్తి, ఇంద్రగంటి, బాడ్డ వెంకటరమణయ్య), వచ్చినవారు ఆ కొరతదీర్చి గంతం గడిచేట్లు చేశారు.

తొలిరోజు – 27 తేది – ప్రబంధసప్తాహాన్ని కలెక్టరు శ్రీ సి. అర్జునరావు ప్రారంభించారు; శ్రీ మోచర్ల రామకృష్ణయ్య అధ్యక్షించారు. 'కళాపూర్ణోదయం' గూర్చి శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి ఉపన్యసించారు.

పద్యం నడవడంలో పింగళి సూరన చూపిన చమకులు, చమత్కారాలు స్ఫూర్తి పులకంగా వివరించారు మోచర్లవారు. ఒకటిరెండు పద్యాలను తీసుకొని, అవి వెనుకనుంచిచదివితే సంస్కృతశ్లోకాలుగా, మంత్రాలుగా కన్పించడం తెలియజేశారు.

రాయల ఆస్థానంలోని అష్టదిగ్గజకవుల్లో పింగళి సూరనను చేర్చడం అదార్శితకమని సోపపత్తికంగా నిరూపించారు మరుపూరు వారు. తెలుగులో మొట్టమొదటి నవలగా 'కళాపూర్ణోదయా'న్ని పేర్కొని, అందులోని కథాకథన వైశిష్ట్యాన్ని విశదీకరించారు. ఒకవేశ్యను ఉదాత్త నాయికగా రూపొందించడంలోనే సూరనప్రతిభా వ్యుత్పత్తులు కనబడ్తాయని; కావ్యం మొత్తం మీద పదిమంది నాయికా నాయకులను ప్రవేశపెట్టి, భిన్న శృంగారాలు వర్ణించినాడని; అన్ని పాత్రల పరిచయాలూ ఉద్యానవనాలలోచేసి, కథ ముగిసేదాకా ఏపాత్రనూ విస్మరించకుండా, తెరమరుగు కానివ్వకుండా నడుపుకొనివచ్చాడని; కథావిధానంలో తిక్కన తర్వాత చెప్పుకోదగిన మహాకవి సూరన అని– అన్నారు.

సభానంతరం శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి 'చిత్రనళీయం' నాటకం ప్రదర్శించారు. ఈ విలేఖరి చూడలేదుకాని,

—తరువాత 8 వ పేజీలో

శ్రీ భువనేశ్వరి సమేత
శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం
మూలపేట — నెల్లూరు

ముక్కోటి తెప్పోత్సవ
★★★ ఆహ్వానము ★★★

శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వాముల వారలకు అనాదిగా ప్రసిద్ధిచెందిన వార్షిక ముక్కోటి ఏకాదశి

తెప్ప వుత్సవము 13-1-76 తేది
సాయంత్రం 5 గంటలనుండి

మూలపేటలోని శ్రీ స్వామివారి స్వంత కోనేరులో కీ. శే. టీమకుర్తి రామలక్ష్మమ్మ, కడనూతల మహాలక్ష్మమ్మగార్ల ధర్మాదాయ స్థిరాస్తుల ఆదాయముతో, శ్రీ నాతా వెంకటశేషయ్యశ్రేష్ఠిగారు సమర్పించిన నూతన తెప్ప మీద వైభవముగా జరిపించబడును. గాన భక్తులు విచ్చేసి తెప్పవుత్సవమును సేవించ ప్రార్థన.

— దేవస్థాన ధర్మకర్తలు —

శ్రీ పులిమి వెంకటక్రిష్ణారెడ్డి, (అధ్యక్షులు)
శ్రీ కంభం మాన్‌సింగ్, శ్రీ తుమ్మల వెంకట్రామిరెడ్డి, శ్రీ ఆరంబాకం రాజసింహ, శ్రీ అయితా వెంకటశేషయ్యశ్రేష్ఠి, శ్రీ బలకం రామక్రిష్ణయ్య, శ్రీ వేమిరెడ్డి అంకిరెడ్డి బి. ఏ., బి. ఎల్. ట్రస్టీలు.
సిరిపురం చంద్రహాస్ బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఫోన్: 838.

సంక్రాంతిని సంబరంగా జరుపుకోనండి!

అందచందాల గుడ్డలను
అలంకరణ దుస్తులను
అత్యధికంగా అందజేస్తున్న వస్త్రాలయం

శ్రీ నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు - నెల్లూరు.

టెరీవూల్, టెరికాటన్ కోటింగులు, జాకార్డు 100% టెరీన్ ప్రింటెడ్ షర్టింగులు, 100% పాలియస్టరు చీరలు, వుల్ వాయిల్స్ లక్ష్మీ విష్ణు టెరీన్ చీరలు.

పట్టుచీరలు, నేత జరీచీరలు మా ప్రత్యేకత

నెల్లూరుజిల్లాలో పంటప్రయోగాల ఫలితాలు

పొటాష్ ఎరువుల వాడకంలో రైతులు జాగ్రత్తవహించాలి!

రసాయనికపుష్టెరువుల ఖరీదు ఈ మధ్య కాలంలో విపరీతంగా పెరిగిపోయింది. ఇవి దొరకటంగూడా చాలకష్టమైంది. అందువలన ఈ ఎరువుల సరైన వాడకంలో రైతులు చాలా జాగ్రత్త చూపిస్తున్నారు.

నత్రజని, భాస్వరము, పొటాష్ (N. P. K.) పైర్లకు కావలసిన ముఖ్య పోషకాహారాలు. మనం ఈ మూడింటిని పైరుకు అందజేసే ఎరువుల్ని వాడుతున్నాం. ఈ మూడురకాల పోషకాహారాలవలన నెల్లూరు జిల్లాలోని వరిపైరు దిగుబడులు ఎంతెంత పెరుగుతాయో చూద్దామనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దాదాపు వందప్రయోగాలు-జిల్లాలోని వివిధ గ్రామాల్లో-రైతుల పొలాల్లో ఐ.ఆర్. 20, దొంగనంబర్లు (కో 29) మొదలైన వంగడాలతో చెయ్యటం జరిగింది. ఈ ప్రయోగాల్లో గమనించిన ఫలితాలను క్లుప్తంగా ఈ క్రింద వివరిస్తున్నాము.

పి. రాఘవులు
వరిపరిశోధనాకేంద్రం, నెల్లూరు.

ప్రతికిలో నత్రజనికి ధాన్యం దిగుబడి 11 నుండి 21 కిలోల వరకు (సగటు 16 కిలోలు) పెరిగింది. అట్లానే ప్రతికిలో భాస్వరానికి ధాన్యం దిగుబడి 4 నుండి 14 కిలోలు (సగటు 9 కిలోలు) పెరిగింది. ప్రతికిలో పొటాష్‌కు 2 నుండి 8 కిలోలు (సగటు 5 కిలోలు) పెరిగింది. ఈ అధిక ఫలితాలు అందిన అయా పోషకాహారాల ఖరీదుతో పోల్చి చూద్దాం. కిలో నత్రజని ఖరీదు సుమారు రూ 4-25, భాస్వరము-రూ 5-50, పొటాష్ – రూ 2-00 అంటే నత్రజని వాడటం వలన, దానికిలో పెట్టుబడికి దాదాపు నాలుగురెట్లు ఫలితం ధాన్యం దిగుబడిలో కనిపిస్తుంది. భాస్వరంవలన రెండింతలకు కొంచెం తక్కువగా పెరుగుతుంది. పొటాష్ వలన సుమారు రెండున్నరరెట్లు అధికాదాయం వస్తుంది.

దీన్నిబట్టి గమనించదగ్గది ఏమిటంటే భాస్వరం, పొటాష్ ఎరువుల వాడకంలో రైతులు కొంత జాగ్రత్త పడవలసి వుంటుంది. ఎందువలనంటే, ఎకరాకు వచ్చే నికరాదాయం పెరుగుతుందిగాని, వాటికై అప్పు పెట్టిన ప్రతిపాయకు వచ్చే ఫలితం తక్కువ. అందువలన భాస్వరం, పొటాష్ ఎరువులను ప్రతిరైతుతన భూములను పరీక్ష చేయించుకొని అవసరాన్నిబట్టి వాడటం మంచిది. ఈ జిల్లాలోని భూముల్లో భాస్వరం తక్కువ నుండి మధ్యస్తము గాను, పొటాష్ మధ్యస్తమునుండి అధికంగాను ఉన్నట్లు తెలుస్తున్నది. భాస్వరం ఒక సీజన్లోవేస్తే రెండుమూడు సీజన్లవరకు

—కొరవ 10 పేజీలో

తాలూకాస్థాయిలో ధాన్యం కొనుగోలుకేంద్రాలుండాలి!

అష్టకష్టాలకు, అననుకూల పరిస్థితులకు ఓర్చి పంట పండిస్తున్నాడు రైతు. అప్పులు చేస్తున్నాడు; నగానట్రా తాకట్టు పెడ్తున్నాడు; పొలంవ్రాతనఖా పెడ్తున్నాడు; అనేల తల్లినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. ఆతల్లి వల్లగాదూస్తే తను బాగుపడగలననే ఆశతో ఊపిరి పీలుస్తున్నాడు. కాని నేటి పరిస్థితులు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి; డోలిలోకి దింపుతున్నాయి; అడకత్తెరలో పడవేస్తున్నాయి.

పండిన ధాన్యం అమ్ముకొనగలమనే నమ్మకం రైతుకు లేకుండా పోయింది. ధాన్యం విక్రయించి బాధలు తొలగించుకోగలమని ఆశించిన రైతు నిరాశాపవతుడవుతున్నాడు. స్వేచ్ఛా వ్యాపారాన్ని అరికట్టింది ప్రభుత్వం. క్రయవిక్రయాల్లో, రవాణాల్లో-అన్ని సందర్భాల్లోనూ నిర్బంధాలు విధించింది. గత సంవత్సరందాకా వ్యాపారులు, ఫుడ్‌కార్పొరేషన్ సంస్థ ధాన్యం కొనుగోలు చేస్తుండింది అందువల్ల అక్కరకు అమ్ముకోదగిన రైతు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకైనా అమ్ముకోగల్గుకు దినాడు. కాని ఎప్పుడా అవకాశ మామృగ్యమైపోయింది. వ్యాపారులూ కొనడంలేదు, ఫుడ్‌కార్పొరేషనూ కొనడంలేదు. పండినధాన్యం పండినట్లే వుండిపోతున్నాయి; చేసిన అప్పులు అప్పులుగానే దిగిలిపోతున్నాయి! ఇక రైతుగతి ఏమిటి? వ్యతిఫలం దక్కనికృషి చేయడం ఎందుకు?- అనే నిరాశానిస్పృహల్లో రైతు కొట్టుమిట్టాడుతున్నాడు. కష్టం తీర్చలేని శ్రమవల్ల ప్రయోజనం ఏమిటనే నిర్వేదం రైతాంగంలో ఏర్పడ్తుంది. ఈ పరిస్థితి మరికొంతకాలం అట్లాగే కొనసాగితే రైతుగతి ఏమౌతుందో, ఈదేశ భవిష్యత్తు ఎట్లా వుంటుందో ఊహకుఅందదు

మన ప్రజాప్రతినిధులందరూ రైతుస్థితిగతులెరిగినవారే. ఈ దేశానికి రైతే వెన్నెముక-అని ప్రబోధించేవారే. కాని ఆ వెన్నెముక విరిగిపోయే విపత్కర పరిస్థితులు దాపురిస్తున్నాయని వారు గుర్తించకపోతే ఎట్లా? ఈ దైన్యస్థితినుండి రైతాంగాన్ని కాపాడడానికి వారు పూనుకోకపోతే ఏదిదారి?

ప్రతి తాలూకాలోనూ – ధాన్యం కొనుగోలు కేంద్రాను స్థాపించడం అవసరం. కొనుగోలుదార్లను నియమించి, వారికి దగ్గరవసతి కల్గించడమూ ఆవశ్యకం.


బద్దెపూడి
వెంకటనారాయణారెడ్డి
(మాజీ శాసనసభ్యుడు)

ప్రతి తాలూకా కేంద్రంలోనూ గిడ్డంగుల సదుపాయం కూడా ఏర్పర్చాలి. అతే యిందులో ఎన్నో యిబ్బందులున్నమాట వాస్తవం. వాటిని నేర్పుగా అధిగమించి, రైతును ఆదుకోవలసిన సమయం ఇది.

దేశం మొత్తంమీద ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురిశాయని, మంచి పంట వచ్చిందని అంటున్నారు. ఇది శుభసూచకం. అతే ఈ పంట రైతును గట్టెక్కించగల్గేదిగా వుండాలంటే, కంట్రోళ్ళు పూర్తిగా తొలగించడమైనా జరగాలి; అది సాధ్యంకానిపక్షంలో, రైతు తన ధాన్యాన్ని అమ్ముకొని మొటనే డబ్బు అందుకొనే సదుపాయం ప్రతి తాలూకా కేంద్రంలోనూ ఏర్పరచడమైనా జరగాలి. ఈ ఏర్పాటు ఎంత త్వరగా జరిగితే అంత

-కొరవ 10వ పేజీలో

ఏపైరుకైనా
సక్రమమైన పోషణకు-సమృద్ధియైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా



సమగ్రమైన సుఫల ఎరువు కళ్ళకి పలుగాని సులాటి రంగులలో ఉంటుంది.

సుఫలద్వారా క్రమమైన పోషణ, దృఢమైన పైరు మరియు చుక్కలపైన పంట.

మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వ రంగసంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-500 004

Kiron-FCI-1

సమర్థతకు గుర్తింపుగా వెండిముక్కపొడిదబ్బి!

1828 అక్టోబర్ మాసాంతంలో సదర్ కోర్టు రిజిస్ట్రారైన జార్జి జె. కనమేయర్ నెల్లూరు జిల్లా జడ్జిగా నియుక్తులైనారు. అయన స్థానంలో కోర్టు రిజిస్ట్రారుగా ఎ. డి. కాంప్‌బెల్‌గారి నియామకం జరిగింది కనమేయర్‌గారు కోర్టునువదలి వెళ్ళిపోతున్నప్పుడు, ముచ్చటైన ముక్కుపొడిదబ్బీని ఒకదానిని నాకు బహూకరించడమేకాకుండా, రెండు యోగ్యతాపత్రాలుకూడా దయచేసినారు. వాటి నకళ్ళు ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

మిస్టర్ జార్జ్ కనమేయర్, వెన్నెలకంటి సుబ్బారావుపట్ల తన గౌరవం తెలుపుకొంటూ, దీనితో పాటు అందజేస్తున్న వెండి ముక్కుపొడి దబ్బీని స్వీకరించవలసిందిగా అర్థిస్తున్నాడు. ప్రభుత్వోద్యోగిగా అయన ప్రదర్శించిన మేలిగుణసంపదకు మిస్టర్ సి కి అతనిపట్ల వున్న గౌరవానికి దిన్నగుర్తింపు దివ్వనంగా దీన్ని బహూకరించుకొంటున్నాడు.

ఈ ముక్కుపొడి దబ్బీపైన కనమేయర్ నామాక్షరాలు, సుబ్బారావు నామాక్షరాలు లిఖితమైవున్నాయి. 1828 నవంబరు 21.

ఇంచుమించుగా మూడేళ్లపాటు సదర్ అదాలత్ కోర్టు రిజిస్ట్రారుగా పనిచేసివున్నందువల్ల, ఈ వృత్తిలో వెన్నెలకంటి సుబ్బారావు (కోర్టువారి హెడ్‌బ్రాన్స్ శేటరు) అత్యంత సమర్థుడైన దేశీయోద్యోగి అని దేశ్యశంలో నాకేమాత్రమూ సంకోచం లేదు. ఇంతటి సమర్థతను నేనిదివరకెక్కడా చూడలేదు. ఈయన స్థానంలో మరొకరి నెరినైనా నియమించవలసివస్తే అది అతిదుస్సాధ్యం. ఈయన సేవలు, కోర్టువారి, ప్రభుత్వంవారి పరిగణనకు ఎంతగానో అర్హతమైవున్నాయి.

27 అక్టోబరు 1828

(సం) జి. కె. కనమేయర్

వెన్నెలకంటి
సుబ్బారావు
జీవయాత్రా
చరిత్ర
— అనువాదం —
డాక్టర్ అక్కిరాజు
రమాపతిరావు

నేను ప్రచురించినమనోహరమైన కథల అనువాదం తాలూకు ముద్రిత ప్రతులు అధికసంఖ్యలో అవసరమై, మద్రాసు స్కూల్ బుక్ సొసైటీవారు 1828 మార్చి నెలలో ఈలేఖను నాకు పంపించారు.

సుబ్బారావుగారికి–

— కొరవ 10 వ పేజీలో

కప్పరాళ్లతిప్ప సెటిల్మెంటుసమస్య- కావలికాలేజి చర్చ



'మనయింటి పండుగల' దివిరోజు కదంబ సన్మానాల్లో ఒకభాగం- సభాధ్యక్షుడు డాక్టర్ గోపాల్ రెడ్డి, సన్మానితుడు డాక్టర్ వి. ఎన్. రెడ్డి, సన్మానసూత్రధారి ఎస్ గురవారెడ్డి, సన్మానితుడు సినీనిర్మాత ఎం. ఎస్. రెడ్డి

సామాన్యం సంఘంకాలు కాకుండా, ప్రయోజనకరమైన కార్యానవస్సుల నిర్వహించడం కావలి విశ్వోదయ ఉశిష్టత. జవహర్‌భారతి రజతోత్సవాల సందర్భంలో రాష్ట్రంలోని విద్యాక్షేత్రంను రప్పించి వివిధ విషయాలమీద గోష్ఠులు ఏర్పాటు చేశారు. అదేసందర్భంలో మొన్న 25 తేదీ కళాశాల జాతీయ సేవాపథకంవారి ఆధ్వర్యాన ఒక చర్చాసదస్సు నిర్వహించబడింది. కళాశాలకు సమాజానికి గల సంబంధం, ప్రధాని ఇరవైసూత్రాల అర్థిక కార్యక్రమం దృష్ట్యా కాలేజి విద్యార్థులనుసరించవలసిన సేవాకార్యక్రమాలు, పరిసర ప్రాంతాల సమస్యలు చర్చనీయాంశాలు.

ఉదయం ప్రారంభసభకు శ్రీ వెన్నెల కంటి రాఘవయ్య అధ్యక్షత వహించారు. రెక్టార్ శ్రీ డి. ఆర్. ఆహ్వానితులకు స్వాగతం పలికారు. సాంఘిక సంస్థేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థులకు హితోక్తులు పలికారు. ఇంతలో కలెక్టరు శ్రీ అర్జునరావు, సాంఘిక సంస్థేమశాఖ డైరెక్టరు శ్రీ కె. మాధవరావు సభనలంకరించారు; తర్వాతి కార్యక్రమానికి అర్జునరావు అధ్యక్షం వహించారు. శ్రీ నన్నపనేని వెంకటరావు నేటి విద్యార్థుల పాత్రను గూర్చి స్థూలప్రసంగం చేసిన తర్వాత సదస్సు చర్చావిభాగాలుగా విడిపోయింది. మొత్తం ఏడువిభాగాలుగా చర్చలు జరిగాయి.

మొదటివిభాగం ల్యాండ్ కాలనైజేషన్‌గూర్చి చర్చించింది. ప్రభుత్వ సహాయం దుర్వినియోగంకాకుండా విద్యార్థులు, సేవాసంస్థలు పర్యవేక్షించాలన్నారు కలెక్టరు అర్జునరావు. కాలనైజేషన్ సొసైటీలను నిర్మాణాత్మకంగానడిపే కార్యకర్తలు లేనందువల్లను కూలీలు మందివికాకపోవడంవల్లను ఆశించిన అభివృద్ధి సాధించలేకపోతున్నాయని శ్రీ పవని శ్రీధరరావు వెలిబుచ్చారు. ఎస్ వి. అంజనీసింగ్ కాలేజి లెక్చరర్ శ్రీ జ్ఞానేశ్వర్ ల్యాండ్ కాలనైజేషన్ వల్ల కాలనైజేషన్ వల్ల గ్రామీణ ప్రాంతాలకుకూడా సమగ్ర బృహత్తర ప్రణాళిక అవసరం అన్నారు. జవహర్‌భారతి వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ నటరాజా ప్రజల దృక్పథంలో మార్పు రానంతవరకు ప్రగతి అసాధ్యమని తేల్చి చెప్పారు.

కప్పరాళతిప్ప సెటిల్మెంటు సమస్యలను గూర్చి రెండవవిభాగం చర్చించింది. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ వెంకటేశం, శ్రీమతి హేమలతా లవణం ప్రభృతులు పాల్గొన్నారు. అక్కడి ప్రజలందరూ వుద్ధరతో దొంగలకారు; దారిద్ర్యము, అకలి వారిని దొంగలుగా మార్చాయి. దొంగలనే మచ్చను పోగొట్టి, వారిని ప్రజల్లోకి తీసుకరావడం ఒక్కరోజులో అయ్యే పనికాదు. ప్రభుత్వము, సేవాసంస్థలు వారి సంస్కరణ కృషికి పూనుకోవాలి- అని చర్చలో పాల్గొన్నవారు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. సదస్సు సూచించిన కార్యక్రమం- సెటిల్మెంటువారిని వేర్వేరు పోటులకు తరలించాలి. వారికి సంబంధించిన ఇరవైసూత్రాలకార్యక్రమంలోని అంశాలను అమలు జరపాలి. చేతివృత్తులు, వారి శక్తులు అభివృద్ధి చెందాలి.

మూడవ విభాగం చెప్పులవారి సమస్యను చర్చించింది. చెన్నారాయపాళెంనుండి చెన్నారాయుడుపాళెం వరకు వున్న 21 పల్లెలు, 1500 జనాభాల సంబంధించి జరిగిన సర్వేనివేదిక సమర్పించబడింది. ఎస్. వి. వయోజనశాఖాధిపతి డాక్టర్ వి. ఎల్. ఎన్. రెడ్డి ఈ చర్చలకు అధ్యక్షం వహించారు. చెప్పులవారి చేపలను మత్స్యశాఖద్వారా విక్రయించే సౌకర్యం; చెప్పులు, నూలు వగైరాలకు బ్యాంకుల ద్వారా రుణాలు; లైట్‌హవుస్, తపాను హెచ్చరికలను గుర్తించుటకు రేడియోసెట్టు సరఫరా, మందిసీటి దావులు, విద్యుదీకరణ; వికలాంగులకు పింఛను, అస్థూ రెప్పు -ఇవీ చెప్పులవారి వుద్ధరణకు చర్చలో జరిగిన సూచనలు.

కావలి పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్య సమస్యలను గూర్చి వివిధ విభాగం పరిశీలించింది. ప్రొఫెసరు డాక్టర్ ఎన్. ఎల్. సాగర్, డాక్టరు లక్ష్మినరసారెడ్డి అధ్యక్షం వహించారు. విద్యార్థులు, అధ్యాపకుల సర్వే సూచనలు నివేదించబడ్డాయి.

కావలి మహిళలకు సంక్షేమ పథకాలను గూర్చి శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కొండా పార్వతీదేవి అధ్యక్షంలో చర్చ జరిగింది. శ్రీమతి ఆనందభారతి కూడా పాల్గొన్నది. ప్రతిపల్లెలో వయోజన విద్యాలయాలు ఏర్పరచి స్త్రీలలోని మూఢవిశ్వాసాలు పోగ్రోలుటకు ప్రయత్నించడం; మద్యపాన, వరకట్ననిషేధం విషయాల్లో స్త్రీలెక్కువ బాధ్యత వహించేట్టు చేయడం-సదస్సులో జరిగిన ముఖ్య సూచనలు.

సాంఘిక దురాచారాలు - యువకుల పాత్ర సదస్సులో శ్రీ వి. అనంతరామయ్య, ఎస్ వి. ప్రొఫెసరు శ్రీ అబ్రహాం పాల్గొన్నారు. మార్పును అంగీకరించని పెద్దల్ని వారి పిల్లలే మార్చగలగాలని, కుల మత తత్వాలను రూపుమాపాలని, దీనికి విద్యార్థులే పూనుకోవాలని చర్చల సారాంశం-

అభిరుచిసదస్సు ఇరవైసూత్రాల అర్థిక కార్యక్రమం-విద్యార్థులు అను విషయాన్ని చర్చించింది. శ్రీ నన్నపనేని వెంకటరావు, రాష్ట్ర జాతీయ సేవాపథకం అధికారు డాక్టరు వి. వెంకటశేషయ్య పాల్గొన్నారు. కళాశాలలో సహకార సంఘస్థాపన, చౌకధరలకు పుస్తకాల సరఫరా, దొంగరేషన్ కార్డులు, దొంగతనాలు, కల్తీలనిరోధం; శ్రమదానంద్వారా బడుగువర్గాలకు సహాయం; ఇరవైసూత్రాల కార్యక్రమానికి వ్యతిరేకంగా ప్రచారం-సదస్సు విద్యార్థులకు నిర్దేశించిన కార్యక్రమం.

ఈ సదస్సుల చర్చా సారాంశాన్ని ఎందుకిస్తున్నామంటే, ఇతరబోట్లకూడా ఇటువంటి చర్చలు జరగాలని, కార్యక్రమాలు ఏర్పాటు కావాలని, సంఘసేవకు విద్యార్థుల్లో ఆలోచనలు కలగాలనే వుద్దేశ్యంతోనే.

పాయింత్రం ముగింపుసభ జరిగింది. మంత్రి శ్రీ భాట్టం చర్చల సారాంశాన్ని సమీక్షించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యను విశ్వోదయ సన్మానించింది.

మంత్రి శ్రీ శ్రీరామమూర్తి జవహర్ భారతి సదస్సులను తొలగిపోస్తూ, మధ్యలో అనేక ఇతర కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు.

అందులో ముఖ్యమైంది కావలి యూత్ ఫోరం వార్షికోత్సవం. శ్రీ పి. రంగయ్య అధ్యక్షించాడు మంత్రి శ్రీ భాట్టం మాట్లాడుతూ గాంధీయుగంలో విద్యార్థులు స్వాతంత్ర్యానికి పాటుపడ్డారని, ఇందిరాగాంధీయుగంలో అర్థిక స్వాతంత్ర్యానికి కృషిచేయాలని ప్రబోధించారు యూత్ ఫోరం కార్యక్రమాలకు శ్రీనివాస్ సన్మానించింది.

—కొరవ 11వ పేజీలో

జిల్లావార్తలు

మా ఖాతాదారులైన రైతులకు

నూతనసంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

సుధా ఎంటర్ ప్రైజెస్

ఎరువుల డీలర్లు - ఈదూరు.

Dealers for :

షా- వాలెస్ అండ్ కంపెని లిమిటెడ్
ఫాక్ట్ (FACT) లిమిటెడ్
ర్యాలీస్ ఇండియా లిమిటెడ్
ఎ. పి. స్టేట్ కో-ఆపరేటివ్
మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్

మావద్ద M F యూరియా, 17:17:17, 24:24:0, ఫాక్ట్ యూరియా, 20:20:0, 16:20:0, సల్ఫేట్, కోరమాండల్ గ్రోమోర్ 28:28:0, 14:35:14, సూపర్ ఫాస్ఫేట్, పొటాష్, ఫోనా సి. ఏ. ఎన్. మొదలకు అన్నిరకముల ఎరువులు క్రొత్తగా తగ్గించిన రేట్లకు దొరకును.

మరియు

టాటాకంపెనివారి తెగుళ్ళ మందులు

దొరకును.

ప్రొప్రయిటరు

రావి మోహన్ చౌదరి



సంక్రాంతి శుభాకాంక్షలతో

హోటల్ స్వప్న

(ఎయిర్ కండిషన్‌డ్)

మాంసాహార భోజనశాల

జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు.

ఫోన్. 888

త్వరలో మా రెస్టారెంటు విభాగముకూడా ప్రారంభమగును.

నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

ఎల్. ఎం. బి. లు

జిల్లాలోని భూమి తనఖా బ్యాంకు పాలకవర్గాల ఆయుష్షు జనవరినుండి మరో మూడుమాసాలు పొడిగించింది ప్రభుత్వం. ఇంతలో వెంకటగిరి బ్యాంకుకు రెండు నెలలుమాత్రం పొడిగింపు యిచ్చారట. గూడూరుకు అసలు పొడిగింపే యివ్వలేదు. సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ రమణరావు 1 తేది గూడూరు బ్యాంకి పాలక బాధ్యతలు స్వీకరించారు.

గూడూరు బ్యాంకి పొడిగింపు కోసం కోట సోదరులు అనచర సహచర బృందంతో హైదరాబాదులో మకాంపెట్టి విశ్వప్రయత్నం చేశారని, చేస్తున్నారని; ఎంత గిష్టూరంగా మాట్లాడినా ముఖ్యమంత్రి ససేమిరా సాధ్యంకాదు పొమ్మన్నాడని నెల్లూరువార్త. కోర్టుకు పోదామా అంటే అదీ వుపయోగపడేట్లు లేదంటారు అధికార్లు. అధికమైన బమ్మలమడుగు సహకార బ్యాంకులకు హైకోర్టు స్టే యివ్వలేదట. గూడూరు బ్యాంకికూడా డి. ఆర్. తీసుకున్నాడు కాబట్టి, కోర్టుకుపోయినా ప్రయోజనం వుండబోదనే సందిగ్ధంలో డోలాందోళిత మనస్కులై ఆలోచనలు సాగిస్తున్నట్లు చెపుతున్నారు. కోట సోదరులకేకాదు, ఎవరికైనా ఈ రోజుల్లో పలుకుబడిని, బలాన్ని చేకూర్చుతుండేది కేవలంకాదు; ఇటువంటి సంస్థలు. అటువంటప్పుడువున్న ఎల్. ఎం. బి. పోవడముంటే, మాగ్కెటింగ్ సొసైటీ సూపర్‌బజారు వంటివి అందకుండా పోవడమంటే, శాసనసభ నియోజకవర్గం దక్కకుండా పోవడమంటే, నల్లపరెడ్డివారికి షాకేగదా! శ్రీనివాసులురెడ్డిగారు గూడూరు నియోజకవర్గాన్ని జనరల్ చేయుటకు సిఫారసు చేయమని ముఖ్యమంత్రిని అడిగారట. ఆయనేమి చేయగలుగుతాడు? తిట్టిన ముఖ్యమంత్రులను పొగడినా, విరోధించి వినమ్రమైనా ఫలితం ఒకటిగానే వున్నట్లుంది, పాపం!

ఆత్మకూరు ఎల్. ఎం. బి. కి పర్సన్ ఇన్‌చార్జిని వేశారు. రాపూరు వగైరాలకు కూడా త్వరలో వేయవచ్చునంటారు. వర్తింపవచ్చునో లేదోకాని, కొన్నిటికి పర్సన్ ఇన్‌చార్జిలను వేయడం, కొన్నిటికి వేయకపోవడం సరైన విధానమవుతుందా?

వరప్రసాదితుడు

శ్రీ ఆనం సంజీవరెడ్డి వరప్రసాదితుడై హైదరాబాదునుండి తిరిగివచ్చాడట, ఏమిటావరం? ఎవరాదైవం?- ఈ సంగతులు ముచ్చటించుకోడానికి కావలసినంత వ్యవధివుంది!

రాజ్యాలు పోతున్నాయి!

పాపం, చాలమంది రాజ్యాధిపతులు కాలోతున్నారు! సమితిరాజాల పదవీకాలం జనవరి 16 తో, జి. ప. గడువు ఫిబ్రవరి 9 తో ముగియబోతున్నాయి. ప్రస్తుతానికి అధికార్ల చేతుల్లో వుంటాయి. దట్టా సవరణ జరిగి, తర్వాత ఎన్నికలు జరగాలి. ఎన్నికలు జరగటాయనే నమ్మకం - మంత్రి పిల్లగుడ్డి చెప్తున్నా- లేదు.

మామూలుగా అయితే ఎన్నికలు జరగడం ఆలస్యమైతే, జరిగేవరకు ఇవి అధికార్ల చేతుల్లో వుంటాయి. కాని ముఖ్యమంత్రి వ్యక్త్యామ్నాయపు ఏర్పాటునుగూర్చి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది జి. ప. లకు, సమితులకు పర్సన్ ఇన్‌చార్జిలు నియమించవచ్చునని విషయజ్ఞుల వూహ. ప్రస్తుత పంచాయతీరాజ్య ప్రభువులు వెంగళరావుగారికి ముందువచ్చిన వారు;

—కొరవ 6వ పేజీలో


జనవాణి

(2 వ పేజీకొరవ)

బొబ్బహోలన్నారు...ఇంకా ఎన్నో! కాని అన్నీ ఎండమావులుగానే వున్నాయి. పునాదిరాళ్ళు రాళ్ళుగానే వున్నాయి కాని ఇళ్ళుగా మారడంలేదు. ఇది ప్రగతి అనుకోవాల్నా. ప్రగల్భం అనుకోవాల్నా?

ప్రజలు ఈవాగ్దానాలకు, శంకుస్థాపనలకు ప్రాధాన్యం యివ్వడం మానేస్తే మంచిదేమో!

మద్రాసు —ఎస్. ఆర్. రెడ్డి


LEONARD REFRIGERATORS


BLUE STAR


STOCKISTS

Air Frige


Near Radha Theatre
Trunk Road - NELLORE

Specialists in repairs of
Air Conditioners, Refrigerators,
Water Coolers & Bottle Coolers


WATER COOLERS


CLIMATIZER DELUX AIR CONDITIONERS


VOLTAGE STABILIZERS


BOTTLE COOLERS

హరేకృష్ణబృందం

(మొదటి పేజీ తరువాయి)

న్నామో తెలియడంలేదు...''

ఇది మేము చేస్తున్న వ్యాఖ్య కాదు; నాలుగురోజులపాటు కోలాహలావరణం లోనూ, టౌన్‌లోనూ, పరిసర గ్రామాలలోనూ పాశ్చాత్య హరేకృష్ణ ఉద్యమకారులు జరిపిన భజనలు, హరినామ సంకీర్తనలు వగైరాలను చూచి, వాటిని చూడ్డానికి జనం తండోపతండాలుగా రావడం చూచి ఒకానొక వృద్ధుడు చేసిన వ్యాఖ్య. దాంతో ఎవరు ఏకీభవించినా, ఏకీభవించకపోయినా ఒక్కటిమాత్రం వాస్తవం - ఈ హరేకృష్ణ ఉద్యమంలో మనజనాన్ని విపరీతంగా ఆకర్షించింది కృష్ణతత్వమూకాదు; ఉద్యమ స్థాపకులైన ఎ. సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాద దర్శనభాగ్యమూకాదు. ఆ పాశ్చాత్య కృష్ణ భక్తులే! దేశదేశాల దొరలు తలలు నున్నగా గొరిగించుకొని, ముచ్చటగా గోష్పాద మంత పిలకలు పెట్టుకొని, నిరాడంబరంగా కషాయగుడ్డలు కట్టుకొని హరి భజన చేస్తున్నారన్నదే మనల్ని ఎక్కువగా ఆకట్టుకొన్నట్టుంది.

సరే - ఈ ఉపోద్ఘాతం యింతటితో చాలించి, అసలు విషయానికి వస్తాము. రేబాలవారి వంశం మరొకసారి తన వదాన్యతాపాన్యత్వాన్ని నిరూపించుకొన్నది; దాన సంప్రదాయాన్ని నిలుపుకున్నది. శ్రీమతి రేబాల సుజాతమ్మ, ఆమె సోదరి శ్రీమతి సి. శుభప్రదమ్మ తమ యావదాస్తిని కృష్ణార్పణం చేయబోతున్నారు. అందుకు మొన్న 4 తేదీ అంకురార్పణ జరిగింది.

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘ స్థాపకుడు శ్రీ ఎ. సి. భక్తివేదాంతస్వామి ప్రభుపాద 3 తేదీ నెల్లూరు వచ్చారు. ఆయనతో, ఆయనకంటేముందు దాదాపు పాతికమంది హరేకృష్ణ ఉద్యమకారులు నెల్లూరికి దిగారు. వారిలో ఎక్కువమంది దాదాపు 10 మంది-అమెరికన్లు మిగతా వారు స్పెయిన్, కెనడా, ఇంగ్లండు, ఆస్ట్రేలియా, మలేషియాలకు చెందినవారు, కొందరు భారతీయులు - మొత్తం 32 మంది దిగారు.

వచ్చిందిమొదలు నగర సంకీర్తనలు ప్రారంభించారు. టౌన్లో పేటపేటా తిరిగారు; తబలా, తాళాలు వాయించుకొంటూ, రాగయుక్తంగా పాడుతూ, పిచ్చిగా ఎగురుతూ భజనలు చేశారు; మోత మోగించేశారు.

దర్గామిట్టలో సుజాతమ్మగారి బంగళా తోటలోని రెండెకరాల జాగాస్థలంలో రాధాకృష్ణమందిర నిర్మాణానికి 4 తేదీ ఉదయం స్వామి ప్రభుపాద శంకుస్థాపన చేశారు. ఆ రెండెకరాల్లో ఒక రాధాకృష్ణమందిరం 2 లక్షలా 55 వేలు వెచ్చించి నిర్మిస్తారట. ఒక్కొక్క లక్షతో ఒక గ్రంథాలయం, ఒక ధ్యానమందిరం, అతిథిగృహాలు కట్టిస్తారట. ఉద్యానవనానికి 25 వేలు విగ్రహాలంకరణాదులకు 40 వేలు మొత్తం 6 లక్షలా 20 వేలు ఖర్చుచేసి, 'రాధాకృష్ణ కాంప్లెక్స్'ను స్థాపించాలని కృష్ణచైతన్య సంఘోద్దేశం.

సుజాతమ్మగారు ఇప్పుడు నాందీగా రెండెకరాల స్థలాన్ని కృష్ణచైతన్య సంఘానికి స్వాధీనంచేశారు. తమ తదనంతరం బంగళా, దానికి అనుబంధంగా వున్న తొమ్మిదెకరాలు సంఘానికి సంక్రమించే ఏర్పాటుచేశారట. అందులో గురుకులం వగైరాలు స్థాపించాలనుకొంటున్నారు.

1966 లో న్యూయార్క్ నగరంలో హరేకృష్ణ ఉద్యమాన్ని ప్రారంభించి, ప్రపంచవ్యాప్తంగా 108 కృష్ణ చైతన్య కేంద్రాలను స్థాపించి, దాదాపు 10 వేల మంది శిష్యులను తయారుచేసుకొన్న పశ్చిమబెంగాలీయుడు స్వామి ప్రభుపాద (79) ఆంధ్రదేశంలో స్థాపిస్తున్న రెండవ కేంద్రమిది. మొదటిది హైదరాబాదు హరేకృష్ణ మందిరం.

శంకుస్థాపనానంతరం స్వామి ప్రభుపాద తమ ఉద్యమంగూర్చి క్లుప్తంగా వివరించారు. భగవద్గీతలో కృష్ణభగవానుడు చేసినబోధను ఆదరించండి; సన్మార్గంలో నడవండి; సదా 'హరే కృష్ణ' నామ జపంతో మనశ్శాంతిపొంది తరించండి; అన్నిటికీ ఆ కృష్ణునే నమ్మండి; ముక్తి పొందండి - ఇదీ ఆయన సందేశం.

సాయంకాలం కోలాహలావరణంలో స్వామి ప్రభుపాద ఉపన్యాసం, భజనలు ప్రారంభమయ్యాయి. స్వామీజీ గొప్ప వక్త కాదు; పైగా వృద్ధాప్యం. ఐతే చెప్పేదేదో స్పష్టంగా, ఆసక్తిదాయకంగా చెప్తారు. చిన్నచిన్న పిట్టకథలతో కృష్ణతత్వాన్ని సులభంగా వివరిస్తారు. ఆయన ఉపన్యాసాలను శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి అతి సులభగ్రాహ్యంగా, ట్రాన్స్‌క్రిప్షన్ అనిపించేంతటి సహజంగా తెలుగు చేశారు.

4 తేదీనుంచి 7 తేదీదాకా ఈ సభలు, భజనలు సాగాయి. చలిలో, ఆరుబయలులో గంటల తరబడికూర్చొని వినడం యిబ్బందికరంగా వుండినా నాలుగురోజులూ శ్రోతజనం వేలాదిగా వచ్చారంటే, తదితర పెల్లుబుకిన తెలుగునాట భక్తిరసం తెప్పలుగా తేట తెల్లముగా ప్రవహిస్తున్నది' అనే గేయం గుర్తుకొచ్చింది!

ఒకవైపు ఈ సభలు జరుగుతుంటే, మరొకవైపు పుస్తకాల అమ్మకం ముమ్మరంగా సాగింది. ఒక ఇంగ్లీషు సన్యాసి 'బ్యాక్ టు గాడ్ హెడ్' అనే హరేకృష్ణ ఉద్యమ పత్రికను పట్టుకొని ఆవేదనగా 'అంతర్జాతీయ పుస్తకం, తీసుకోండి' అని తెలుగులో చెప్తూ తిరుగుతుండినాడు.

ఈ నాలుగురోజుల్లో పుస్తకాలద్వారా నైతేనేమి, టికెట్లద్వారా నైతేనేమి, జీవిత సభ్యులను చేర్చడంతోనైతేనేమి, మొత్తం 50, 60 వేల రూపాయలదాకా ప్రోగుచేసి వెళ్లినారు. తలకు రు 2222లు చెల్లించి ఇప్పుడు 10 మంది జీవిత సభ్యులయ్యారు. సంవత్సరంక్రితం ఈ హరేకృష్ణులు మొదటిసారిగా నెల్లూరు వచ్చినప్పుడు 26 మంది సభ్యులయ్యారట. ఈ మొత్తం అంతా ఇక్కడి రాధాకృష్ణ కాంప్లెక్స్‌కే వెచ్చిస్తారట; ఇంకా ఇతరదేశాలనుండి కూడా విరాళాలు ప్రోగుచేసి నిర్మాణం పూర్తిచేస్తారట.

స్వామీజీ 8 తేదీ ఉదయం వెళ్ళిపోయారు. ఆయనతో కొందరు భక్తులు వెళ్ళారు; ఇంకా కొంతమంది ఇక్కడే వున్నారు. 13 తేదీదాకా వుంటారట. ఆ తర్వాతకూడా, రాధాకృష్ణమందిర నిర్మాణం పూర్తయ్యేదాకా ఐదుగురు స్వాములు యిక్కడే వుంటారట.

సరే, అసలు నెల్లూరులో ఈ హరేకృష్ణ ఉద్యమానికి సూత్రధారులైనవార్ని గురించి చెప్పుకోవాలి. వారు - రోటరీ అధ్యక్షుడు శ్రీ కొండా గోపాలరెడ్డి, టెక్నోక్రాట్స్ అధిపతి శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి, చిత్తశుద్ధి కల్గిన యువకులు ఈయిద్దరూ. పైగా యిద్దరిదీ భల్లూకపుపట్టు హరేకృష్ణ భక్తులను నెల్లూరుకు ఆహ్వానించి, నెల్లూరీయులకు పరిచయం చేసింది కృష్ణారెడ్డి. రాధాకృష్ణ కాంప్లెక్స్‌కు అహరహమూ కృషి చేసింది గోపాలరెడ్డి. ఇద్దరిపేర్లలో కృష్ణశబ్దం వుండడమే ఈ బాంధవ్య రహస్యమేమో!

GWALIOR SHOW ROOM

Offers Special Discount

10%

Terene Sho

TRUNK ROAD - NELLORE.

TEL : 1039

త్వరపడండి! ఆలసించిన ఆశాభంగం!

1-11-75 నుండి 14-1-76 వరకు

సంక్రాంతి పండుగ సందర్భముగ

మా షాపులోని అన్నిరకములపై

5% మొదలు 50% వరకు

రిబేటు యివ్వబడును

రాయపురపు శంకరయ్య అండ్ సన్స్

ట్రంకురోడ్డు :-: నెల్లూరు

ఫోన్: 138.

నెల 1.క రు 10.00 లు చెల్లించే ఒక సంవత్సరం కాలపరిమితిగల స్కీములోచేరి మంచి వస్త్రములను పొందండి

రైతు సోదరులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రపంచ బ్యాంకు పథకంక్రింద

ఫోర్డు-3000 మరియు ఎస్కార్టు-335

ట్రాక్టర్లను

ఈ నెలనుండి డెలివరీ యివ్వచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము

పై పథకంలో రానివారు నిరుత్సాహపడకండి.

మీకున్నూ యివ్వగలము. త్వరపడుడు. ముందుగా బుక్‌చేసిన ముందుగా యివ్వగలము.

★

40-45 కిలోమీటర్లు - ఒక లీటరు ఖర్చుతో "మికిని" కార్బొరేటర్ అమర్చిన

"రాజ్‌దూత్"

మోటారు సైకిలు, మరియు స్కూటర్లు

అడిగినవెంటనే సప్లయి చేయగలము.

— వివరములకు —

M/s. GOLDFIELDS

Phone : 634

No. 6, Old Post office Road,

NELLORE-3



మా తండ్రి

శ్రీ హరిప్రసాదరెడ్డి

4-1-76 తేది దివంగతు లైనారు

వారి ఉత్తరక్రియలు

జనవరి 20, 21 తేదులలో మానేగుంటపాడులో

మా యింట జరుగును. బంధుమిత్రులకు తెలుపడమైనది.

—శేబాల ద్వారకనాథరెడ్డి.

గమనిక

మా ఖాతాదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు

అందరికి మా హృదయపూర్వక

సంక్రాంతి శుభాకాంక్షలు

సంక్రాంతి పండుగకు బాలబాలికలకు, యువకులకు, యువతులకు, వృద్ధులకు సరిపడు అనేక క్రొత్తరకముల వస్త్రాలు తెప్పించాం వ్రాయనలవికావు. అన్నియు సంసమైన ధరలు. గమనించండి. వెంటనే వచ్చిచూడండి. ఆలసించిన రకములు అయిపోగలవు.


ఇట్లు,

శమరాకను గరీష్మించువారు

మోహినీ స్టోర్స్

ఫోన్ : 282

ట్రంకురోడ్డు - నెల్లూరు.



హిందూస్థాన్ మిల్క్ ఫుడ్ వారి చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనం

'బూస్ట్' (హార్లిక్స్ ఉత్పత్తిదారుల తయారి) విడుదల సందర్భమున

కుమార్ బిజెన్సిన్, నెల్లూరివారి

ఆధ్వర్యమున తే 23-12-75 దిన నెల్లూరులో జరిగిన వూరేగింపు దృశ్యం.

నెల్లూరుముచ్చట్లు

(6వపేజికొరవ)

అందరూ అయినవారుకారు. వర్క్ ఇజ్ వర్షిప్ నియామకం జిగేల్మనిపిస్తే, అందరూ అయిన మనుషులవుతారు; తర్వాత ఎన్నికై వచ్చేవాడుకూడా అయిన అనుయాయుడే కావచ్చు. అయితే ఈ వర్క్ ఇజ్ వర్షిప్ నినాదాలు కాస్త సంకటమైనవే అయినప్పటికీ ప్రత్యేకంగా ఒక గ్యారంటూ కాదు; అందరూ అయిన వుండాలే! నెల్లూరుజిల్లా వరకైనా యిది వాస్తవ పరిస్థితి. ఇటువంటి వ్యక్తుల నియామకాలు అయ్యి చేగదా! కాలం అయినకు అనుకూలంగావుంది. ఆమేరకు యిటువంటి యిబ్బందులను సులభంగా దాటగలడేమో!

పంచాయితీ రాజ్య వ్యవస్థలను పదవ్యుత్తులను చేయబోయి కాను పదవ్యుతుడై నాడు పిచి అదేపనిచేస్తూ కాను బలపడ బోతున్నాడు వెంగళరావు పని ఒకటే; ఫలితా - మాత్రం వేరు!

మేగోరె మెల్లగాం

శ్రీ వ. భేర్మా శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక టెలిగ్రాం యిచ్చాడు:

భూపరిమితులకు స్వాగతం. వ్యవసాయం తీసుకునే మిగులు భూమికి నిర్ణయించిన పరిహారం రాష్ట్ర రాష్ట్రాలకి భిన్నంగావుంది. మిగులు భూములకు నిర్ణయించిన పరిహారం విషయంలో ఆంధ్ర రైతులకు తీరని అన్యాయం జరిగింది. న్యాయమైన పరిహారం నిర్ణయించవలసిందిగా ముఖ్యమంత్రికి సలహా యివ్వండి. లేకుంటే రైతులు అన్యాయమై పోతారు-ఇదీ మేగోరె టెలిగ్రాం.

ధర్మకర్తలు

నెల్లూరు కన్యకాపరమేశ్వరి ధర్మకర్తల సంఘాధ్యక్షుడుగా శ్రీ మాదాల గోపాలయ్య ఎన్నుకోబడినాడు. తక్కిన ట్రస్టీలు: కామిశెట్టి ఆదిశేషయ్యశ్రేష్టి యడ్డవల్లి గోవిందుశ్రేష్టి, అయికా సుబ్బరాయుడు శ్రేష్టి, పెనల వెంకటసుబ్బయ్య, ఎం. శ్రీరాములు, విడవలపాటికన్నయ్య.

బుజబుజనెల్లూరు రామాలయం ధర్మకర్తల సమాలోచ్యక్షుడుగా కాకాని కన్యాశెట్టి, ఉపాధ్యక్షుడుగా దుడ్డవల్లి గోవిందుశెట్టి, కోశాధిపతిగా రామవరపు శంకరయ్య, కార్యవర్గంగా దూడల రమణయ్య ఎన్నుకోబడినారు.

మరణం

మాగుంటసుబ్బరామి, ఎం. ఎల్ సి. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి బియ్యం బుడు శ్రీ కేదాల హరిప్రసాదరెడ్డి (56) 4 తేదీ గుండెపోటుతో మరణించాడు. మృతుడు ద్వారకనాథరెడ్డికి వారి బంధువర్గానికి మానసిక వేదన

అయ్యో, పాపం!

మునిసిపల్ ఆఫీసు గుమస్తా శ్రీ ఎ. వుల్లయ్య ఏడేళ్ళకూతురు శ్రీలత ఏ పరిస్థితుల్లో మరణించిందో విన్నవ్యక్తు హృదయం తల్లడిల్లిపోతుంది. 2 తేదీ సాయంత్రం స్కూలునుండి ఇంటికి ఆలస్యంగా వచ్చిందటకు తల్లి దండించింది అంతే; అమ్మాయి అదృశ్యమై పోయింది వెతికారు, బాధపడ్డారు; పోలీసులకు 4 తేదీ వుదయం అమ్మాయి శవం ఆత్మకూరు బస్టాండు వద్ద సర్వేపల్లి కాల్వలో తేలింది. చలి, అకలిబాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నదో, ప్రమాదవశాత్తు కాల్వలోపడిందో తెలియదు. పెద్దవారి భయంతో, జీవితంమీద ఆశతో ఆవసిహృదయం ఎంతగా అల్లల్లాడిపోయిందోపాపం! శోకసముద్రంలోవున్న ఆ తల్లిదండ్రులకు భగవంతుడు ఆత్మస్థయిర్యాన్ని కల్గించుగాక!

ఘంటసాల సన్మానం

వృద్ధ రంగస్థానటుడు శ్రీ ఘంటసాల రాధాకృష్ణయ్యను బ్రాహ్మణ మహాసభ 29 తేది ఆంధ్రసభలో రు 606 లతో సన్మానించింది.

సంక్రాంతి అభినందనలు

మి కొలతలలో,
మి పిల్లల కొలతలలో.
రంగురంగుల దుస్తులు
మా షో రూమునందు
చూచి ఆనందించండి.

సిటీ డ్రెస్ హౌస్

(Textilers & Tailers)

ట్రంకురోడ్ - నెల్లూరు.

444

పొఫిల్మ్‌లో చేరండి

జాతీయ, అంతర్జాతీయ అత్యుత్తమ చలనచిత్రాలను తనివితీరా చూచి ఆనందించే అవకాశం! సంవత్సరానికి 20 చిత్రాలు చూడవచ్చు. సభ్యులుగా చేరండి. సభ్యత్వం 1976 కు రూ 15 లు మాత్రమే!

వివరాలకు

ఎం. టి. శేఖర్‌రెడ్డి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నెల్లూరు.

VACANT SITE For Lease

Vacant site availab'e in Duggisettiy Lakshmaish vari Garden, Useful for Industries, Theatres or any concern.

Enqu'ry before 9 a m. with
B. Subbaratnamma,
179 2nd Ward Upstair,
Nawabpet, Nellore-2
Camp: 4, Loadikhan Street,
T. Nagar, Madras 17

లైట్ హౌసెస్, మరియు
లైట్ పిప్పు డిపార్ట్‌మెంటు

సవరణ

తే 19-12-1975 ది 'జమీన్‌రైతు' సంచికలోని 8 వ పేజి 2 వ కాలములో ప్రచురించిన నెల్లూరు జిల్లా, కృష్ణపట్నం రేవునందలి రాతికంకరమాయుడతిబండలు వగైరా సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు తీసుకొను ఆఖరు తేది 10-1-1976 అని ప్రకటించినాము. దానికి బదులుగా సీల్డు టెండర్లు తీసుకొను ఆఖరుతేది 12-1-76 అని చదువుకోవలెను.

—davp 700 (42) 75

V. S. ఫైనాన్స్ కార్పొరేషన్

సంతపేట - నెల్లూరు.

మరలా మేము ఫిక్సెడ్ డిపాజిట్‌లు తీసుకుంటూవున్నాము. 36 నెలలకు 18% వడ్డీ- ప్రతి ఆరునెలలకు వడ్డీ చెల్లింపు పద్ధతి

వొమ్మిన సుబ్రహ్మణ్యం

మేనేజింగ్ పార్టనర్.

ఫోన్: 335. 788.

పైలట్ డీజల్ ఆయిలు ఇంజన్


Pilot

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది.

మిడిల్ ఈస్ట్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మనదేశానికి విదేశ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది.

పేటన్నిటికి కారణం:

పైలట్ ఇంజనుయొక్క పనితనం



శ్రమలేని,
నమ్మకమైన,
సులిమెత్తని నడత.

6 HP 650 RPM
8 HP 850 RPM
10 HP 950 RPM

తయారుచేయువారు:—

మవాని ఇంజనీరింగు వర్క్స్

10, భక్తినగర్ స్టేషన్ ప్లాట్స్

రాజకోట్ (గుజరాత్) - 360002

గ్రామ్స్: పైలట్ ఫోన్: 25262, 28538

డిస్ట్రిబ్యూటర్సు:-

M/s రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్,

సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు-1.

ఫోన్: 1594

రైతుసోదరులకు, పారిశ్రామికులకు, మాఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు!

నిపుణుల సాంకేతిక పరిజ్ఞాన తో పారిశ్రామికంగా పురోగతి చెందుతున్న సంస్థ

ఆంధ్రా ఇంజనీరింగ్ వర్క్స్

ఆర్. ఆర్. స్ట్రీట్ — ఉయ్యాలకాల్వ పిధి — నెల్లూరు

మావద్ద అన్నిరకములైన పైపులకు పైపు వృధాపోకుండా మరలు పేయుటకుపిలుగా అమర్చబడిన లేతు మిషనరీగలదు. దీనివలన ఫిల్టరుపాయింట్లు పేయువారికి పైపు వృధాపోకుండా ఎక్కువలాభము కలుగును

మరియు క్యాంకుషాప్టు గ్రయిండింగ్, ఆయిల్ ఇంజను రిపేర్సు, ఆటోమోబయిలు వర్క్స్, వెల్డింగు మరియు వాటర్ పంపులు, అన్నివిధములైన పనులు సకాలములో తయారుచేసి యివ్వగలము

ఇంటర్నేషనల్ ట్రాక్టర్ రిపేర్లు మా ప్రత్యేకత

ఆంధ్రా ఇంజనీరింగ్ మేనేజిమెంట్ & స్టాఫ్.

ఆంధ్రప్రదేశ్ ఆగ్రో యిండస్ట్రీస్‌వారిచే అప్రూవ్‌చేయబడిన

అత్యున్నతమైన అధునాతనమైన

మా "ఎక్స్‌పోర్టు క్వాలిటి"

"ఫీల్డుమ్యాన్ ఆయిల్ ఇంజన్లు"

కొనండి, ఫలితము పొందండి!

త్వరలో మా

"గోల్డ్‌మ్యాన్ ఆయిల్ ఇంజన్లు"కు

ఎదురుచూడండి.


తయారుచేయువారు:

ఫీల్డుమ్యాన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్-నెల్లూరు

డిస్ట్రిబ్యూటర్సు :

శ్రీ లక్ష్మీ ఇంజనీరింగు కంపెని

ఉయ్యాలకాలవ వీది - నెల్లూరు.



శ్రీ లక్ష్మీ ఇంజనీరింగు కంపెని,

ఉయ్యాలకాలవవీధి - నెల్లూరు

మా యితర యింజన్లు:- "క్యాపిటల్", 'జనత", "భారత్" ఆయిల్ యింజన్లు.

అన్నివిధములయిన స్పేర్‌పార్టులు మావద్ద హోల్‌సేల్‌గాను రిటైల్‌గాను దొరకును.

—కారంశెట్టి వెంకట్రామయ్య అండ్ బ్రదర్స్.

జిల్లా సప్లయి ఆఫీసు
కార్యాలయము నెల్లూరు
D. 8727/74, తే 2-1-76 ది

లారీ యాలం నోటీసు

ఎ. పి. ఎ. 4978 లారీ 10-2-76 తేది మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు జిల్లా సప్లయి ఆఫీసు కార్యాలయములో యాలం చేయబడును. సదరు లారీ నెల్లూరు రూరల్ పోలీసుస్టేషన్ అవరణములోయున్నది. యాలములో పాల్గొనదలచినవారు ముందుగా రూ. 2,000 లు అక్షరములా రెండు వేలు స్టేట్ బ్యాంక్‌లో జిల్లా రెవిన్యూ ఆఫీసరువారిపేర డ్రాపుపొంది జిల్లా సప్లయి ఆఫీసరువారిముందు దాఖలుచేసినతరువాత యాలములో పాల్గొనవచ్చును. ఇతర షరతులు జిల్లా సప్లయి ఆఫీసులో పొందవచ్చును.

జి. రఘునాథరావు,
జిల్లా సప్లయి ఆఫీసరు.

గుంటూరు అడిషనల్ సబ్‌కోర్టులో
A. S. 209/69 E. P. 67/75

మక్కెన కాపయ్య —వాది
గద్దె శ్రీనివాసరావు —ప్రతివాది

గుంటూరు డిస్ట్రిక్టు మంగళగిరి సబ్‌లో చేరిన మందడం గ్రామంలో ప్రతివాది తాలూకు జప్తుకాబడిన స్థిరాస్తికి యిస్తి హారుఅయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం.

సర్వే నెం. 95 యె 8-70 ట్లు మిండి మలె యె 4-37 ట్లు హె. 1-744 ర్లకు హద్దులు తూర్పు వెంపరాల రమురాములు దక్షిణం గద్దె వీరభద్రయ్య వగైరా పడమర యీ నెంబరులోని గద్దె రామస్వామి వుత్తరం వట్టికూటి కాపయ్య వగైరా యీ హద్దుల మధ్య యె 4-37 ట్లకు సరిఅయిన హె. 1-74 4/5 ర్లు శేరి మెరక భూమి షుమారు కిమ్మతు రూ. 12000 లు వేలం వాయిదా 8-3-1976, ఈ ఆస్తికి 1-1-59 నుండి 19-5-71 వరకు ఇ. సి. దాఖలు చేయబడినది. ఇ. సి. దాఖలా అన్యాక్రాంతములు యేమిన్నీ లేవు. సదరు ఆస్తియందు ప్రతివాదికి సంపూర్ణ హక్కుభుక్తములు కలవు పూర్తిగా వేలంకావలెను.

—మాధవపెద్దిన రాధాకృష్ణమూర్తి
వాది అడ్వకేటు

తెనాలి ప్రిన్సిపల్ సబ్‌కోర్టులో
ఓ. పి. 41/75

1) చుండూరు శేషమ్మ
2) ఆలపాటి హైమావతి | పిటీషనర్లు

కూనల పూర్ణచంద్రరావు — రెస్పాండెంటు

పిటీషనర్లు, రెస్పాండెంటు చుండూరు కోటిరత్నమ్మపేర 1-2-71 నరు 10,000 లకు ప్రాయింది యిచ్చిన ప్రోనోటు బాకీని వసూలు చేసుకొనుటకు తమకు వ్యతిరిక్షన్ సర్టిఫికేటు యిప్పించవలయునని పై నెంబరున పిటీషను దాఖలుచేయగా నోటీసు నిమిత్తం 28-1-76కి వాయిదా వేసినారు. అప్రేవణలు గలవారు పై తేదీన పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తమకుగల అభ్రేవణలుస్వయంగా గాని, అడ్వొకేటుగారి ద్వారాగాని తెలుపు కొనవలెనని యిందు మూలముగా తెలుపడమైనది.

—దింతమనేని శివరామయ్యచౌదరి
అడ్వొకేటు

జమీన్‌రైతు చందా

సంవత్సరానికి	రు 25-00
6 మాసములకు	రు 13-00
ఒకప్రతి	00-50

శ్రీకాకుళం ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జివారి కోర్టులో

O. E. P. 36/73 Sc. 22/69

బసవ వెంకటలక్ష్మం 2 గైరాలు
—వాదులు (డి హోల్)

దండుగుల వీరయ్య వగైరాలు —ప్రతివాదులు
(కె. డి. లు)

— స్థిరాస్తి వేలం నోటీసు —

పై నెంబరు అమలులో వాదులకు రావలసిన డిక్రీ మొత్తం రూ. 1597 లు డిక్రీ ఖర్చులు రూ. 363-80 లు, దర్మిలా వడ్డి, వగైరాలుక్రిందను రూ. 2324-60 పైసలకు, 1 మరియు 2 ప్రతివాదులు దాదాదర్మిలా దగిపోయినందున వారి వారసులైన 3 నుండి 9 వ్యతివాదులు స్వాధీన హక్కుఅనుభవంలో నున్నటువంటి గ్రా॥ జి॥ మెట్టువల్లంపూములు వివరం. లాటు I సర్వే నెం. 213/2B పూరా మెట్ట యె 3-47 ట్లులో 0-86 ట్లు (0-344 హె.) మాత్రం.

హద్దులు: [తూ] గోర్ల [ద] సికుపారే దెడ [వ] దింతు తోగుల, మొయ్యిల అప్పడు కాలాకా పల్లం [ఉ] లాది క్రిష్ణమూర్తి; పెద్దిరి దిన్నప్పన్న వగైరాలు మెట్టు యీమధ్య 0-86ట్లు 2-7-1968 దండుగుల రామన్న, యీ ఆస్పారావు, దండుగుల వీరయ్యకు క్రయం ఇది ప్రైవేటు డీడ్ 894/68. డి. హో. విలువ రూ. 860 లు అమీను విలువ రూ. 1290 లు. లాటు II డిటో జిల్లా డిటో తాలూకా; డిటో సబ్‌రిజిస్ట్రారువారి యిలాకా; డిటో గ్రామమందు చేనుటువంటిన్ని, డిటో ఆసామిల హక్కుఅనుభవంలో నున్నటువంటిన్ని వప్పంగి గ్రామంలో రాజమార్గమునకు దక్షిణ-ఉత్తరదిశలనున్న పూర్లు దీనికి హత్తియున్న భాగిస్తరం డోయ నెం. 2-37 మరియు 2-38 గల [తూ-ప] 12 గ. వెడల్పు (11-03 మీ.) [ఉ-ద] 20 గ పొడవు (18-18 మీ.) కొలతల గల పూరి ఇల్లు ఆవరణస్థలమునకు హద్దులు: [తూ] మారోతి వీరయ్య పూర్లు దానికి హత్తియున్న భాగిస్తరం [ద] రాజమార్గం [ప] దండుగుల వీరయ్య తాలూకు భాగిస్తరం [ఉ] ఆశింటి చంద్రయ్య మొట్ట ఆకబట్ట 6-8-1969 దండుగుల వీరయ్య వగైరాలు గేదెల రామమ్మ పేర రూ. 4500 లకు తనఖా డాక్యుమెంటు నెం. 2467/1969 డి. హో. విలువ రూ. 500 లు అమీను విలువ రూ. 600 లు.

షరా: పైరెండు ఆస్తుల మ్నూ 20-6-73 తేది మరియు 3-7-73 తేదీ క్రయ బీజీలకు లోబడియున్నవి ఆ క్రయబీజీలు వినాబి అని వాదులువాదిస్తూయున్నారు. వాదులు ఆ క్రయబీజీలన్నమ్నూ వేలూవేసినదో అందుపై వచ్చే రిస్కును అండర్ బేక్ చేస్తూ అఫిడవిట్టు దాఖలుచేసివున్నారు యీ సంగతి వేలూ షరతులలో తెలియ జేయడమైనది.

—తర్ర శ్యామసుందరరావు,
వాదులతరపు అడ్వకేటు.

సప్తాహాలు

(3వపేజికొరవ)

నా ఉద్దరం బాగా రక్తికట్టిందని, రామసుబ్బారెడ్డి శెభాష్ అనిపించుకొన్నాడని విన్నాము.

' ' '

మర్నాడు-29 తేది-'రమణీయ రామాయణ' కర్త శ్రీ దగ్గిశెట్టి వెంకటరమణయ్య అధ్యక్షతన, పొద్దుటూరీయుడు శ్రీ ఎస్. రాజన్న 'మనుచరిత్ర'నగూర్చి మాట్లాడాడు. అధ్యక్షుడొక మందిమార్కు చెప్పాడు-కృష్ణరాయలు కాలంనాటి ఏమో కార్యక్రమాన్ని నిదిసిస్తూ, ఏకపత్నివ్రత వైశిష్ట్యాన్ని ప్రవచితం చేయడమే పెద్దన 'మనుచరిత్ర' లక్ష్యం అన్నాడాయన.

రాజన్న సంగీతంతో జనాన్ని ఆకట్టుకొన్నాడు. పద్యం నాటకఫక్కీలో కాస్త వ్యంగ్యంగా చదువుతాడు; ఉపన్యాసధోరణీ అలవర్చుకొన్నాడు. ఐతే ఆ ఉపన్యాసం బారుగా సాగుతుండేకాని, లోతుగా వుండదు 'మనుచరిత్ర'మీద ఆయన ప్రసంగంకూడా పామరజన రంజకమైనంతగా, పండితజనామోదయోగ్యం కాలేకపోయింది. పైగా కొంత అశ్లీలంకూడా ధ్వనించింది. 'ఏకాంతమనందునున్న జవరాండ్ర నెవండిడి పల్కరించు లాగితియ కాక...'-ఇందులో ఆయనకు 'కాక' తగిలిందట. పండిత సభలో తమాషాగైనా అనరాదుమాట! వ్యాకరణం '...త్రోవదప్పితిం, గ్రొవ్వున నిన్న గా గ్రము ...' అనడంలో 'తిన్నగ్రొవ్వు'తో ఈవర్యతాగ్రం చేరాన'న్న అర్థంకూడా చెప్పుకోవచ్చునట! 'తింగ్రొవ్వున'కు 'తిన్నకొవ్వున' అని అర్థంచెప్పడం ఎంతసాహసం! 'నీ బ్రవరాఖ్యుడ'నని చెప్పుకోవడంలో, నేను నీకు మందివరుణ్ణి అని;-'...దెబ్బగదవే తెరువెద్ది శుభంబు నీకగుడా' అనడంలో 'ఎద్ది శుభంబునీకగున్' అని ప్రవరుడు స్ఫురింపజేసినట్లు వరూధిని భావించిందట. దీన్ని అర్థం అనాల్నా, పెళర్థం అనాల్నా?

' ' '

29 తేది శ్రీ బడి గురవారెడ్డి అధ్యక్షతన, అనంతపురం - పి. జి. సెంటర్ రీడరు, 'అముక్తమాల్యద' పరిశోధకుడు డాక్టరు టి. కోటీశ్వరరావు 'అముక్తమాల్యద'నుగూర్చి ప్రసంగించాడు. ఈ ప్రబంధ సప్తాహాని కంతటికీ హైలైట్ అని చెప్పదగిన ఉపన్యాసం కోటీశ్వరరావుది.

''కవిత్వం రమణీయమైన ఊహకాదు. దేశసంస్కృతిని వ్యాఖ్యానించేదే మహాకావ్యం. ప్రారంభాంత సమన్వయ రహితమైంది కావ్యమేకాదు. ఈ దృష్టితోచూస్తే 'అముక్తమాల్యద' మహాకావ్యం; శ్రీకృష్ణరాయలు ప్రబంధయుగంలో మహాకవి; 'స్పిరిచ్యువల్ ఈక్విలిబ్రియమ్' తెలిసినవాడు.

''భారతీయ నాగరికతలోంచే దాంపత్యమేనని మొట్టమొదటిపద్యంలోనే సూచిస్తాడు రాయలు. లక్ష్మిని, విష్ణువును స్తుతించి, దివరికి వెంకటేశ్వరుడితో అంతం చేస్తాడు. స్త్రీ పురుషుడనే రెండు అర్ధ వ్యక్తాలను కలిపి ఒక సంపూర్ణవృత్తం చేశాడన్నమాట.

''ఇష్ట దేవతా స్తుతి ద్వారా సృష్టిరహస్యాన్ని వ్యక్తం చేస్తాడు. ఆదిశేషుడంటే మొట్టమొదటిజీవి అని అర్థంగమక, దాంతో ప్రారంభిస్తాడు. తర్వాత గరుత్మంతుణ్ణి, సేనావతినిస్తుతిస్తాడు. వీడవ ఆశ్వాసంలో విష్ణుచిత్తుడు గోదాదేవిని శ్రీరంగపట్టణం తీసుకెళ్ళినప్పుడు ఈ వరుసక్రమాన్ని తిరగేస్తాడు. ఈ మొత్తం కలిపి యజ్ఞమవుతుంది; దానిమూర్తి విష్ణువు.

''అముక్తమాల్యద సైజు దిన్నదైనా, మహాభారత ప్రణాళికలో సాగినకావ్యం. కథను నడిపించడంలో ఎక్కన మళ్ళీ బ్రహ్మాండాడా-అనిపించజేస్తాడు రాయలు. మహాభారతం తర్వాత, ఇంత విశాలవస్తువర్ణన చేసిన కవి వరకాడు లేడు ఆ బ్రహ్మాతృణ పర్యంత సమస్త వస్తువులను వర్ణించి, అనేకత్వంలోంది ఏకత్వం తీసుకొచ్చి, అన్నిటి అంతర్గత సూత్రం విష్ణువని తేల్చాడు.

''కృష్ణరాయలు దివ్యశక్తి. కాబట్టి శబ్దాతిక్రమం వుంటుంది. పెద్దనరసహృదిగనుక ఊహను పూహగానే చెప్తాడు. రాయలు అందులో అనేకానేక విషయాలు, సాంకేతికాచారాలు చొప్పిస్తాడు. వస్తువైవిధ్యంచూపి, సమన్వయం సాధించి, ఔచిత్యాన్ని పాటిస్తాడు.''

-ఇట్టా విషయప్రధానంగా సాగించిన కోటీశ్వరరావుగారి ప్రసంగం. ఊకదంపుడు లేదు; అప్రస్తుత ప్రసంగమూ లేదు.

30 తేది సాహిత్యాభిమాన అభినందన

' ' '

31 తేది శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షతన శ్రీ పోలూరి హనుమద్దాపకీ రామశర్మ 'పాండురంగ మాహాత్మ్యా'న్ని గూర్చి ప్రసంగించారు. తెనాలిరామలింగనికి అపూర్వసదాలు వాడడం ఇష్టం; అవి వ్యాకరణ సమ్మతంకావని దిద్దడం సరికాదు. పాండురంగడు-అని వుంటే, దాన్ని 'పాండురంగుడు' అని దిద్దారు. అట్టాఅయితే 'రామలింగుడు' కావాలి. 'ఏరతమ్ముడా!' అని వ్రాసినవాడు తెనాలి రామకృష్ణుడు. వ్యావహారిక శబ్దాలకు గతి కల్పించాలనే ప్రయత్నం అందులో వ్యక్తమవుతూంది - అన్నారు దీపాలవారు.

''సంస్కృత కవిసమయాలమీదనే ఆధారపడి సాగుతుండిన తెలుగు సాహిత్యాన్ని ఒక మలుపుదిప్పి, స్వతంత్రతా ప్రయత్నం చేసినవారు రాయలు, రామలింగకవి. 'పాండురంగమాహాత్మ్యం'లో సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన పాత్రలే కన్పిస్తాయి. నింగివేల్పులను నేలకుతెచ్చి, నేలవేల్పులను నింగికి తీసుకపోయినవాడు తెనాలికవి.

''ఆయన కావ్యంలో కథాగమనం, రసపోషణలనుమించి ఉక్తివమక్కృతి కన్పిస్తుంది. అది ఒక్కోసారి రసపోషణకు అడ్డువస్తుందికూడా. కరుణరసాన్ని చూపాల్సిన నప్పుడూ వికటత్వం చోటుచేసుకొంటుంది.

''విష్ణుభక్తి ప్రధానమైన గ్రంథంలో శివభక్తికూడా ప్రస్తుతించిన ఉదారుడు రామలింగడు. తడు ప్రబంధకవుల్లో అనేకుల కంటే స్వతంత్రుడు''- అన్నారు తానీ రామశర్మగారు.

' ' '

1 తేది 'విజయవిలాసం'మీద ప్యాద్దుటూరు కాలేజి తెలుగు పండితుడు శ్రీ ఎల్లంరాజు శ్రీనివాసరావు ఉపన్యసించారు; డాక్టర్ వెంపాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు.

శ్రీనివాసరావు ప్రసంగం విశ్వంఖలంగా, వివిధ విషయసంభరితంగా, పాండిత్య ప్రకర్షంగా సాగింది. 'విజయవిలాసం' గూర్చి ఆయన చెప్పింది చాలా కొద్ది; జనా తాపీధర్మారావు వదిలిపెట్టిన ఒకటిరెండు ముఖ్య వాఖ్యానాలు చేశాడు. 'వందుబుధి యిది గోవధనావరించు...' అనేపద్యం చేమకూర వ్రాసివుండడని తా పీ వారు వదిలేశారు. దాన్ని 'ఇదిగో వధనావరించు.' అని అర్థంచెప్పుకోవాలని శ్రీనివాసరావు వ్యాఖ్యానించాడు. అదే పద్యంలో 'వచ్చితురకవుగదా'- అంటే 'పక్షి వాహనంగదా' అని అర్థం చెప్పుకోవాలన్నారు.

ప్రాచీన కవుల్లో ఉత్తరుద్ధి వున్నవారు నన్నయ, పోతన, నందితిమ్మన, చేమకూర వెంకటకవి మాత్రమేనని; నన్నయలోని కథా కథనశక్తి, తిక్కనలోని సంభాషణా కౌశలం, పోతనలోని భారతి, పెద్దనలోని శిగిలిగి, ముక్కుతిమ్మనలోని మధువలుకులు, రామరాజభూషణుని శబ్దపటిత్వాలు-ఇవన్నీ చేమకూరవెంకటకవి వుటికి వుచ్చుకొన్నాడని; ఐనా 'స్వరాపోల కల్పితమనోజ్ఞ కథాగతి'నే కావ్యావతారుడని శ్రీనివాసరావు అన్నాడు. వీటిని సోదాహరణంగా వివరించివుంటే బాగుండేది. మిత్రుండిద శ్రీనివాసరావు తన అసాధారణ ధారణాశక్తితో గోతంను మంత్రముగ్ధుణ్ణి చేశాడు.

-అంతటితో సాహిత్యోపన్యాసాల సమాప్తం ప్రతినిధిసభానంతరం నాటక ప్రదర్శనలు జరిగాయి. నెల్లూరు యువకుల 'మరోమొహంజదారో', శేదాల రమణ 'తులాభార', సత్యమూర్తి బృందం 'అల్లూరి సీతారామరాజు', ఎమ్. ఎం. కె వారి 'అనాడు', గూడూరీయుల 'నటరాజ', సోమిశెట్టి నరసింహగుప్త 'రోషవారా' వగైరా నాటకాలు ప్రదర్శించబడ్డాయి.

' ' '

దివరోజున శ్రీ వద్దాదిమల్లికార్జునరావు అధ్యక్షతన శ్రీ సి. వి సుబ్బన్న అష్టావధాన కసరత్తు తొమ్మిదిమంది పృచ్ఛకులతో జరిగింది. అంతా షరామామూలే! తర్వాత సన్మాన వరంపర. అదొక తాతర. వి ఎన్. రెడ్డిగారికి సన్మానమని ప్రకటించారు. ఆయనతోపాటు మరొక డజనుమందిని వేదిక ఎక్కించి, సన్మానించారు. అందరికీపత్రాలు చదివించి, శాలువాలు కప్పినారు కాని ఏదీ హుందాగా జరగలేదు. దర్శకులు పి. సి. రెడ్డి, కె. ఎస్. రామిరెడ్డి; నేపథ్యదర్శకుడు లక్ష్మీకుమార్‌రెడ్డి; రచయితలు శ్రీశ్రీ, ఆత్రేయ, దాసరి; నిర్మాత ఎం.ఎస్ రెడ్డి; గాయకుడు బాలసుబ్రహ్మణ్యం; హీరో 'చందమామ' సంపాదకుడు బాలశౌరిరెడ్డి; రంగస్థలనటులు మంటపాలరాధాకృష్ణయ్య, చంద్రకాళ; మేకప్ నిపుణుడు కుమార్ సన్మానాలందుకొన్నారు. మంటపాల రాధాకృష్ణయ్యకు విరాళాలు సేకరించి, హెచ్చు తక్కువ రు 700 లు బహూకరించారు. నాటకాలు ప్రదర్శించిన బృందాలకు మంచి షీల్డులిచ్చారు. శ్రీ గోపాలరెడ్డి సభను అధ్యక్షించారు.

-మొత్తానికి గురవారెడ్డిగారు సంతర్పణ వంటి సప్తాహాంతో సంబరం కల్గించారు.

— —

(3 వపేజీ కొరవ)

చర్యలవలన ఆ అంశాలు గట్టిగా, ఫలప్రదంగా అమలు జరుగుతున్నవని రుజువు చేసుకోడానికి ఈ పార్టీనాయకులు సిద్ధపడుతున్నారు. కాంగ్రెసుపార్టీతో, కాంగ్రెస్ ప్రభుత్వంతో వారు సంపూర్ణంగా సహకరిస్తారు. అట్టి సహకారంవల్ల ఫలితాలు రాకుండా వారు సహించలేరు.

— —

సవరణ

29-12-75 తేది సోమవారం స్వర్గస్థురాలయిన నా భార్య రాజా కళ్యాణమ్మ ఉత్తరక్రియలు జనవరి 12, 13, 14 తేదిలలో నెల్లూరులో మా స్వగృహమున జరుగును లోగడ 21-1-1976 తేది జమీన్ రైతులో ప్రకటించిన ఉత్తరక్రియలజరుగు తేదీలు పొరపాటు. గమనింప మనవి.

రాజా రామకృష్ణయ్యచెట్టి
నెల్లూరు.

తోట అమ్మకమునకు

నెల్లూరు జిల్లా, కావూరు తాలూకా, కొండ్రపు నాయుడుపల్లెలో షుమారు 15 ఎకరముల తోట, అందులో కొన్ని మంచినిమ్మచెట్లు, 2 బావులు, కరెంటు మోటారు, పంపు సెట్టు వగైరాలు. మంచినిమ్మచెట్లు వేయుటకు మంచి భూమి. వివరాలకు—

Advt Box No 216
Zamin Ryot - Nellore

1975 నీతిచంద్రిక-

సంఖ్యలో తమిళ పరిశ్రమను మించింది- కానీ కొత్త వింత, పాత రోతగానే ఉంది!

ఏపేటా పెరిగే వస్తులభాని! సినిమా పరిశ్రమ తట్టుకోలేకపోతున్నదనీ, పరిస్థితి యిట్లానే కొనసాగితే మనదేశంలోకూడా పరిశ్రమ హాలీవుడ్‌లోవలెతీవ్రమైన సంక్షోభానికి గురికావలసి వస్తుందనీ సినిమా

◆◆ 'జెమిని' ◆◆

ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేస్తూనే వున్నారు. కారణాలుం పెరిగిపోతున్నదనీ, తారల ధోరణులు మారకపోతే సినీ పరిశ్రమ కుంగిపోక తప్పదనీ పెద్ద-చిన్న నిర్మాతలు గగ్గోలు పెడుతూనే వున్నారు.

"పాడిపంటలు"తో కృష్ణకు పునర్జన్మ!

కాలావధం ఎవరికొత్రకాదు, ఎవరికీశాశ్వతంకాదు! ఇవ్వాళ పెద్ద తారలైనవారే, రేపటికి అనామకులవుతారు. అట్లాగే, నేటికి పరిగణనకు రానివారు రేపటికి పెద్దతారలవుతారు.

రకరకాల ఆరోపణ, అవరోపణలకు గురి అయిన కృష్ణ తారా జీవితం, అయన నటించిన "దేవదాసు"తో సందేహాస్పదంగాతయారైందన్న వాస్తవాన్ని విస్మరించలేకపోయినా-ఇవేళనే ఆంధ్రలో పూర్తిస్థాయి షూటింగ్ జరుపుకొని, సంక్రాంతికి విడుదలకు సిద్ధం అవుతున్న "పాడిపంటలు"తో కృష్ణకు పునర్జన్మ తథ్యం అని తెలుగు సినిమా పరిశీలకులు చెప్పే తోస్యం నిజం అవుతుందా?

వేచిచూదాం!

చిత్రనిర్మాణవ్యయం పెరిగిపోతున్నదనీ దివరకు నిర్మాతకు-కానతప్ప-యింకేమీ మిగలటంలేదనీ చలనచిత్ర పారిశ్రామికులు ఆక్రందనలు వెలిబుచ్చుతూనే వున్నారు. ఇన్నిరకాల ఆందోళనలు వినవస్తున్నా, కనిపిస్తున్నా ఏపేటా తయారయే చిత్రాల సంఖ్య తగ్గకపోవటంతో, ఈ కారణాలన్నింటికీ మించిన ఆకర్షణ ఏదో యీ పరిశ్రమలో వుందని మళ్ళీమళ్ళీ రుజువు అవుతూంది

సహజంగా చిత్రనిర్మాణ సంఖ్యలో తమిళ చిత్రాలకే దక్షిణాదిన వ్యవసస్థానం లభించే అనవాయితీనికూడా, యీ 1975 లో తెలుగుసినిమా అధిగమించింది. తమిళంలో 70 చిత్రాలు తయారయితే, తెలుగులో 86 చిత్రాలు రూపొందటం- ఒక రకంగా తెలుగు సినిమా పరిశ్రమలోని ఆర్థిక వ్యవస్థీకరణకు నిదర్శనమే అయినా, దీనిదాటునకూడా ఎన్నో అవాంఛనీయ ధోరణులు వున్నాయన్న వాస్తవాన్ని పరిశీలకులు విస్మరించలేరు.

మరీ విశేషం ఏమంటే, తెలుగులో డబ్బింగ్ చిత్రాలకు మార్కెట్ పడిపోయిందని ఒకవైపు వింటూనేవున్నా, మరోవైపు-1975 లో తయారైన 86 చిత్రాలలో 17 డబ్బింగ్ చిత్రాలు కావటం గమనార్హం. అయినా, దీనికి కారణం ఫలానా అని నిర్దిష్టంగా చెప్పలేం.

పాతవారు పడిపోయారనీ, లేదా పాతవారికి మార్కెట్ లేదనీ అంటున్నా, పాతవారితే ఎక్కువ చిత్రాలు వుంటున్నాయి. 1975 లో అనారోగ్యకారణాలవల్ల ఒక్క చిత్రంలో అయినా నటించని అక్కినేని నాగేశ్వరరావును మినహాయిస్తే, తతిమా హీరోలయిన ఎన్.టి.రామారావు, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు-ఒక్కొక్కరు ఎనిమిదేసి చిత్రాల్లో నటించారు. అట్లాగే వాణిశ్రీ తొమ్మిది చిత్రాలలో అగ్రతాంబూలం అందుకొంటే, ఒకేసి చిత్రాలతో అతర్వాత స్థానాన్ని జమున, మంజుల నిలబెట్టుకొన్నారు. సహాయపాత్రల్లో 31 చిత్రాలు నటించిన అల్లురామలింగయ్యకు ప్రథమ స్థానం, 24 చిత్రాలు నటించిన సత్యనారాయణకు రెండవస్థానంలభిస్తే, ఆడవాళ్లలో రమాప్రభ (14), పండరీబాయి (10) ముఖ్యంగా నిలుస్తారు. దర్శకుల్లో దాసరి నారాయణరావు, పి.ఏ.రెడ్డి-ఒక్కొక్కరు

—కొరవ 10 పేజీలో

నిశాంత్-

ఇదేనా తెలుగు సంస్కృతి?

"1975లో నిలుగా జరిగిన ఒకకథ" అన్న విషయం హిందీలో తయారైన "నిశాంత్" అనే ఒకచిత్రం అసలుసిసలు తెలుగు కథావస్తువు; అరోజుల్లో తెలుగువారి సామాజిక పరిస్థితులు ఎట్లావుండేవో తెలిపే ఒకరచనగురించి ప్రయత్నం

స్వాతంత్ర్యానికి ముందుకాలం కావటం, యీకథ జరిగింది తెలంగాణా ప్రాంతంలో

నని ఆదర్శకుడు (శ్యామబెనగల్) పేర్కొనటంవల్ల, యీచిత్రం ఇక్కడి జనులదారి

లఘుసమీక్ష

విధానాలను తెలియచేస్తుంది ఆగ్రామంలో ముగ్గురున్నదమ్ములు వుంటారు – వారిది

—కొరవ 10 వ పేజీలో



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ధర్పులు తగ్గించమనికాదు పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. పూపారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఏదిగి, అధికదాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా చేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్టైతే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.
పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.
విజయ్ కాంప్లెక్స్‌లతో పాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.
విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.



విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే దగ్గరిలో ఉన్న డీలరును సంప్రదించండి. తగిన సలహాలను, సరఫరాలను ఉచితంగా మీకు అందజేస్తారు.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028

VIJAY
MADRAS FERTILISERS
MFL-1074

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
అభిమానులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

బాబి ఎంటర్ ప్రైజస్

సంతపేట (మార్కెట్ సమీపం) నెల్లూరు.

★ బాబి ఇన్‌స్టాల్‌మెంట్స్
★ బాబి డెకరేటర్స్

మావద్ద వాయిదాలపద్ధతిపైన సరసమైన ధరలకు స్టీలు బీరువాలు, ఫ్యాన్లు, సోఫా కం బెడ్లు, అన్నిరకముల ఫర్నీచరు, డెకరేటివ్, వాల్ పేపర్లు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లభ్యమగును.

అన్నిరకములైన సీలింగులు చేయబడును. ఎ. సి. రూములు కట్టబడును. సినీ డెకరేషన్లు చేయబడును.

ఒకసారి విచ్చేసిన మా ప్రత్యేకత, ప్రతిభ మీకే తెలియును.

శ్రీ కృష్ణా ఫైనాన్సు కార్పొరేషన్ (రిజిష్టర్డు)

16/99, అత్తికోట అగ్రహారం
ట్రంకురోడ్డు - నెల్లూరు-1.
బెనిఫిట్ -కం- సేవింగ్సు స్కీము

15 వ డ్రా ఫలితాలు
25.12.75

ఒక్కొక్కరికి రూ 310-00 వంతున
నెం. 1232 సిరిరెడ్డి సత్యమ్మ - కోవూరు
నెం. 1393 వలువాది సుబ్బారావు పూడివర్తి
నెం. 468 దొనివర్తి సుబ్బమ్మ - నెల్లూరు

కె. రామసుబ్బారెడ్డి
మేనేజింగ్ పార్టనర్.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
ఓ. ఎస్. 206/72 ఇ. పి. 17/75
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, నెల్లూరు -ప్లయింటిఫ్.
యస్. పుల్లారెడ్డి -ప్రతివాది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నెల్లూరు డి. ము. కోర్టునద్ద 27-1-1976 తేదిన బహిరంగ వేలం వేయబడును.

నెల్లూరు తాలూకా, ముత్తుకూరు సబ్ రిజిష్ట్రారులో చేరిన పొట్టెంపాడు గ్రామములో చేరిన భూముల వివరములు—

1) వెట్‌ల్యాండ్ ఎస్. నెం 511-2764/2 య 1-84 సెంట్లు, ఎస్. నెం 511-2765 య 3-21 సెంట్లు— వెరసి య 5-05 ట్లు
డి. హో. వ్యాల్యు: రు 4000-00
అమీనా వ్యాల్యు: రు 21000-00
వెట్ ల్యాండ్ 512 ఎస్. నెం 2767 య 3-05 సెంట్లు. ఎస్. నెం 512-2768 య 1-20 సెంట్లు వెరసి: 4-25.
డి హో. వ్యాల్యు: రు 2000-00
అమీనా వ్యాల్యు: రు 12000-00
—యం. మల్లికార్జునరావు, అడ్వకేటు.

కర్నూలు ప్రి. సబ్ జడ్జి కోర్టులో
ఓ. ఎస్. 14/1942 ఆర్.ఇ. పి. 55/1973
1) శిరిపి అచ్చమ్మ 2) ఎస్. నారాయణ రెడ్డి. —అర్జిదార్లు.
1) శిరిపి రామసుబ్బారెడ్డి 2) శిరిపి ఈశ్వరమ్మ. —రెస్పాండెంట్లు.

ఈ నెంబరులోని అర్జిదార్లకు రెస్పాండెంట్లు ఇవ్వవలసిన భరణము డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను రెస్పాండెంట్లతాల్కూ యీ క్రింద కనిన భూములను యీ లమునకు కోరియుండగా వాయిదా 22-1-76 తేది పుదయం 11 గంటల లగాయితు 5 గంటలలోగా యాలం వేయబడును. కొట్టి కొనదలచినవారు పై తేదిన పై కోర్టులో హాజరై సవాలు చేయవచ్చును తెలిసేది.

—షెడ్యూలు—

కోవెలకుంట్ల తాలూకా, లింగాల గ్రామములోని స్థిరాస్థి వివరము—

స. ఖక్కి	స. నెం	ఎ. సెం.	శిస్తు
1) ,,	234	0-68	2-1-0
		మానిముందరచేను	
2) ,,	192	2-85	5-69
3) ,,	196	5-72	11-44
		చిన్నయ్యరచేను	
4) ,,	199	2-60	5-37
		రాగులకాడిచేను	
5) ,,	141	3-31	6-10
		నంభివానిచేను	
6) ,,	56	0-73	1-7-0
7) ,,	43	0-86	2-9-0
8) ,,	39	2-11	4-4-0
		7, 8 మానిముందరచేను	
9) ,,	93/1	2-79	5-18-0
		గుడ్డెటివానిచేను	
10) ,,	83/2	1.21	2-11-0
		గుడ్డెటివానిచేను	

—పి. వెంకటరెడ్డి, అర్జిదార్ల పరంవకీలు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో
ఓ. ఎస్ 366/73 ఇ. పి. 344/75
దేవరపల్లి జయరామిరెడ్డి —డి హో.
ఇండియన్ టుబాకో సప్లయర్సు ప్రయివేటు లిమిటెడ్, చిలకలూరిపేట. —జెడిలు

డి. హో. తరపున జె. డి. ల తాలూకు వేలం కావలసిన స్థిరాస్థి వివరం—

1) నర్సరావుపేట డి॥ రి॥ ఒంగోలు స॥ రి॥ టంగుటూరుగ్రామంలో జె.డి. లకు హక్కుగల నెం 43 పట్టా దాఖలా సర్వే నెం 1273/3, య 2-32 ట్లున్నూ; సర్వే నెం 1273/2 య 1-18 ట్లులో 1-09 సెంట్లు కల్లు రెండు సర్వే నెంబర్ల విస్తీర్ణం య 3-41 ట్లు లేక 1 హెక్టారు 6549 చ. మీ. యీక్రప్రదేశం భూమికు హద్దులు—[తూ] ట్రంకురోడ్డు, [ద] మక్కెన రాఘయ్య భూమి, [ప] గొల్లపూడి వెంకట సుబ్బయ్య భూమి కొంతవరకు, చిరిమెళ్ళ రాఘవులు భూమి కొంతవరకు. [ఉ] మక్కెన వెంకయ్య భూమి. ఈ హద్దుల లోని కొరుమెట్ట య 3-41 సెంట్లు.
డి. హో. క్రయం: రు 3000-00
అమీనా కిమ్మత్తు : రు 6820-00

2) నెం 43, పట్టాదాఖలా సర్వేనెంబరు 1274/2 య 1-80 సెంట్లు భూమికి హద్దులు— [తూ] ట్రంకురోడ్డు [ద] సర్కారు డొంక, [ప] మక్కెన వెంకట సుబ్బయ్యభూమి [ఉ] మక్కెన వెంకయ్య భూమి. ఈ హద్దులలోని కొరుమెట్ట భూమి య 1-80 సెంట్లు లేక 7283 చ. మీటర్లు
డి. హో. క్రయం : రు 1000-00
అమీనా క్రయం : రు 3600-00

3) సర్వే నెం 1274/1, య 1-80 సెంట్లులో య 0-90 సెంట్లుకు హద్దులు— [తూ] ట్రంకురోడ్డు, [ద] మక్కెన వెంకయ్య తాలూకు భూమి [ప] తిరివెళ్ళమూడి రామచంద్రరావు భూమి, [ఉ] మక్కెన రాఘయ్య భూమి. యీ హద్దులలోని య 0-90 సెంట్లు లేక 3642 చ. మీటర్లు
డి. హో. క్రయం . రు 500-00
అమీనా క్రయం : 1800-00
వేలం వాయిదా తేది : 2-2-76
పరదర్ హియరింగు తేది : 9 2-76
పరా : పరాధీనములు లేవు.
—యస్. సత్యనారాయణరావు.
డి. హో. త అడ్వకేటు.

తెనాలి డి. ము కోర్టులో
ఓ. ఎస్. 814/71 ఐ. ఎ. 1872/75
The Ponnur Municipality, Represented by its Commissioner & S. O. —వాది.
వుప్పాల నాగేశ్వరమ్మ —ప్రతివాది.

పై నెంబరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 2-3-76 దికి వాయిదా అయి వున్నది. సదరు వాయిదాతేది పుదయము 10 గంటలకు పైకోర్టులో హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను.
—వి. వి సుబ్బారావు, వాది అడ్వకేటు.

నెల్లూరు 1 వ అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో
ఐ. ఏ. 489/75 ఓ. ఎస్. 344/72
నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —పిటిషనరు.
5. బొన్నలగడ్డ మురళీమోహనరావు వగైరాలు —రెస్పాండెంట్లు.

ఈ నెంబరులోని ప్రిలిమనరి డిక్రి ప్రకారం ఫైనల్ డిక్రిని ఇవ్వవలెనని కోరుచు ఈ పిటిషను దాఖలు చేసియుండుటుందున 5 వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం తే 23-1-76 దికి వాయిదా వేయబడియున్నది. ఈ విషయమై 5 వ రెస్పాండెంటుకు ఏదైనా ఆక్షేపణలు వున్నఎడల తే 23-1-76 ది పగలు 11 గం॥ లకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలసినది.
—మేనకూరు మోహనరామరెడ్డి, పిటిషనర్ అడ్వకేటు.

కొనుగోలు కేంద్రం
(4 వ పేజి తరువాయి)

మందిని. అలస్యమయ్యేకొద్ది రైతు చాలా కష్టనష్టాలకు గురికావలసి వస్తుంది. ఇప్పటికే ఆలస్యం అయింది; ఇంకా జాప్యం జరగడం ప్రమాదకరం.

పత్రికలేకాదు; ప్రజాప్రతినిధులు, రాజకీయపక్షాలు ఈ సమస్యనుగూర్చి తీవ్రంగా ఆలోచించి, ప్రభుత్వ దృష్టికితెచ్చి, పరిష్కరించడం కనీసకర్తవ్యం. తీవ్రసంక్షోభాల మధ్య ఊగిసలాడుతున్న రైతాంగాన్ని కాపాడవలసిన ఈ సమయంలో ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుంటే దుష్ఫలితాలు అతి తీవ్రంగా వుంటాయని మనవి చేస్తున్నాను.

పొటాష్ ఎరువులు
(4 వ పేజి తరువాయి)

దాని ప్రభావం వుండవచ్చు.

ఈ సంవత్సరము ఈ జిల్లాలోని రైతాంగము చాలమంది దుక్కిపిండిగా కాంప్లెక్సు ఎరువుల వాడకం తగ్గించారు. వత్తిడిని ఎరువులనే(యూరియా.సి.ఎ.ఎన్.) వాడారు. ఎరువుల ధరలు పెరిగినందువల్ల ధాన్యానికి రేటు లేనందువల్ల ఇట్లా చేశామంటున్నారు. అంతేకాక, పొటాష్ పైరుకు చాలమంది వేయలేదన్నమాట. దీనివల్ల జరిగే లాభనష్టాలు ఆలోచిస్తే మొత్తంమీద దిగుబడులుతగ్గుతాయని, ఈ సంవత్సరం అంతగా కనిపించక పోయినా, వరుసగా కొన్ని సీజన్లు ఇవి వాడకపోతే భూమిలో పీటివపరిమాణంచాలా తగ్గుతుంది. అట్టి పరిస్థితులలో వేయుపైర్ల దిగుబడులు చాలాహీనంగా వుంటాయి.

స్వీయచరిత్ర
(4 వ పేజితరువాయి)

స్కూలు బుక్ సొసైటీ మేనేజింగ్ కమిటీవారు మీరు తెలుగులోకి అనువదించిన వినోదకథలు (ప్లీజింగ్ టేల్స్) వెయ్యి కాపీలు ఇంకా వారికవసరమైనందువల్ల అచ్చువేయించవలెనని తలచినారు. అచ్చు కివ్వబోయేముందు మీరు ఒకసారి దానిని చూస్తే బాగుంటుందనీ, రెండోముద్రణలో మార్పులూ చేర్పులూ చేసి మెరుగుపరచ దలచుకుంటే అట్లాచేసే అవకాశం ఇందువల్ల లభిస్తుందనీ అనుకుంటున్నారు. నా వ్యక్తిగతాభిప్రాయమే చెప్పవలసివస్తే మార్పులూ చేర్పులూ చేయాలనికాని, ఇంకా ఇంతకన్నా మెరుగులుదిద్దే అవకాశం వుందనికాని నేను అనుకోవడంలేదు. మీ పుస్తకం చాలా చక్కగా, సమగ్రంగావుండే వుంటుందని నా గాఢమైన నమ్మకం. కాని గ్రంథకర్తలు ఇంకోరకంగా భావించవచ్చునుగదా!

మీ మిత్రుడు
కాలేజి (సం). హెచ్. హార్క్‌నెస్
7 మార్చి 1828 సెక్రటరీ

ఈ లేఖకు నా సమాధానం ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

కెప్టెన్ హెచ్. హార్క్‌నెస్,
కాలేజిబోర్డు సెక్రెటరీగారికి

అయ్యా,

మీ దయాపూర్వకమైన 7 వ తేది లేఖ అందింది. వినోదకథల తెలుగు అనువాదం నిర్దుష్టంగానే వుందనీ, ఆశించిన స్థాయికి అనుగుణంగానే వుందనీ మనవి చేసుకుంటున్నాను. కాబట్టి మీరాశించే ప్రయోజన నిమిత్తంగా యీ పుస్తకాన్ని యథాతథంగా అచ్చుకివ్వవచ్చు.

9 మార్చి 1828. ఉ టాను.
మీ అత్యంత విధేయోద్యోగి
(సం.) వి. సుబ్బారావు
(సశేషం.)

1975 సినీచంద్రిక
(9 వ పేజి తరువాయి)

వాలగేసి చిత్రాలు - పక్క మార్కులు కొట్టాను.

లెక్కలమాట అట్లావుంది, యీ లెక్కల దాటువున్న వాస్తవాలను పరిశీలిస్తే, యీ సంవత్సరంలో తయారైన చిత్రాలు చాలా వరకు పరిశ్రమకు ఒక్కోరకమైన నీతిని వ్యక్తంచేశాయి.

ఉదాహరణకు ప్రథమంగా ''ముత్యాలముగ్గు'' తీసుకుందాం. ఇందులో పరిశ్రమ తెలిసికోవలసిన నీతులెన్నోవున్నాయి. కథ చెప్పవలసిన తీరులో చెప్పి, చక్కని సంగీతాన్ని జోడిస్తే, తారలు కొత్తవారనీ, పాతవారనీ భేదం పాటించరు ప్రేక్షకులు అని తెలియచెప్పింది ''ముత్యాలముగ్గు''.

అట్లాగే నటీనటులు ఎంత అనామకులయినా, చక్కని దర్శకుని చేతిలో పడితే, ఆ చిత్రం విజయవంతమై తీరుతుందని నిరూపించింది ''స్వర్గం-నరకం''.

ఒకనటుడు తెరమరుగైనా, అవకాశాల్ని బట్టి మళ్ళీ విజృంభించే అవకాశాలుంటాయని నిరూపించాయి-ఎదురులేని మనిషి, నిప్పులాంటి మనిషి, అన్నదమ్ముల అనుబంధం-వంటి చిత్రాలు.

అశ్లీలత, అసభ్యత లేకుండా తీసే చిత్రాలకు తెలుగువారి ఆదరణ ఎప్పుడూ వుంటుందని నిరూపించింది ''జీవనజ్యోతి''.

మంది చిత్రాలకు ఖర్చుకాదు ముఖ్యం, అంతకంటే ముఖ్యమైన అంశాలు వేరే వున్నాయి అని నిరూపించాయి ''బాబు'' ''చీకటి వెలుగులు'' చిత్రాలు. దానికి వుదహరణగా 'భారతంలో ఒక అమ్మాయి' ''దేవుడే దిగివస్తే'' వంటి చిత్రాలు కనుపిస్తున్నాయి

చిన్నతారలతో పొదుపుగా తీసేచిత్రం ఏమాత్రం బాగున్నా, బాక్సాఫీస్‌వద్ద వల్లి కొట్టనవసరంలేదని నిరూపించింది- చిన్నతారల చిత్రం ''చిట్టెమ్మ-చిలకమ్మ''.

అయినా, కొత్తతారలతో తయారయ్యే చిత్రాలన్నింటికీ ప్రజలు జేజేలు కొట్టరనీ, క్వాలిటీ ముఖ్యమనీ హెచ్చరిస్తున్నాయి- యీ సంవత్సరంలో ఎప్పుడో సెన్సారయి విడుదలకాని కొన్ని కొత్తతారల చిత్రాలు.

హిందీలో హిట్ అయిన చిత్రానికి తెలుగులో మినిమం గ్యారంటీ వుంటుందన్న సామాన్యుడి నానుడిని ''నిప్పులాంటి మనిషి'', ''అన్నదమ్ముల అనుబంధం'' చిత్రాలు మరీమరీ బలపరుస్తున్నాయి!

ఇట్లా జాబితా వేసికొంటూ వెళితే, మనకు ఎన్నో చిత్రాల్లో ఎన్నో నీతులు కనుపిస్తున్నాయి. కాని, ఆయానీతులు అంతటితో సరి! భవిష్యత్తు భవిష్యత్తే! కొత్త ఒక వింత, పాత ఒక రోత!

నిశాంత్
(9వ పేజి తరువాయి)

అక్కడి రాజ్యం. పోలీసులుసైతం వారి మోచేతిక్రింది నీరు తాగవలసిందే. ఇక మామూలు పేదా బిక్కీ చెప్పనే అక్కరలేదు.

ఆగ్రామానికి వుపాధ్యాయుడుగా ఎక్కడి నుంచో బదిలీ అయిన ఒక యువకుడు, అతనిభార్య, ఒకేఒకపసిబిడ్డ ఆగ్రామంలో వాతావరణంచూసి ఆశ్చర్యపోతారు. ఈలోగా జమీందారు తమ్ముళ్ళకు ఆటీచరు భార్యమీద కన్నుపడి, ఆమెను తీసుకెళ్ళి, తన యింట్లోనే వుంచుకొని, తమ్ముళ్ళు ముగ్గురు – ఒకరి తర్వాత మరొకరు ఆమెను అనుభవిస్తూ వుంటారు. ఆమె మొదట్లో కాస్త చిరాకుపడినా, ఆమెకు కూడా యిదంతా నచ్చినట్లే కనుపిస్తుంది. చీకటిపడేసరికి ముస్తాబవుతుంది, పూలు పెట్టుకొంటుంది, తమ్ముళ్ళ కర్రా షికార్లకు వెళ్ళుతుంది. చివరకు ఆ భాగ్యహీనైన మొగుడు ఏ గుళ్ళోనో కనిపిస్తే, ఏ

పాపమూ ఎరగని ఒక్కటే ఏడవటంకు హీనంగా చూస్తుంది- ఇది చిత్రం నడిచిన తీరుతెన్నులు!

తెలుగుదేశంలో తయారై, తెలుగు సంస్కృతి పేరిట దేశమంతటా స్వైరవిహారం చేస్తున్న యీ చిత్రం తెలుగువారి సంస్కృతిని కించపరిచింది!

సంస్కృతిపేరిట, సాహిత్యం పేరిట ప్రపంచమహాసభలు వైభవంగా జరిపిన తెలుగు ప్రభుత్వాధినేతలు యింకా మౌనం వహిస్తే ఎట్లా?

ప్రకటన

నెల్లూరుతాలూకా చెముడుగుంట పోష్టు, బురాన్‌పూర్గ్రామం కాపురస్తుడు అమ్మిరెడ్డి చినమస్తాన్‌రెడ్డి భార్య సుబ్బమ్మ తెలియజేయునదేమనగా.

నాభర్త మతిస్థిమితంలేకుండావున్నారు. ఆయనను మోసవిధంగా తమఆధీనములో పెట్టుకొని అమ్మిరెడ్డి దక్కిణమ్మ వగైరాలు య. 2-32 సెంట్ల మాగాణి భూమిని 10-11-75 తేదిన రిజిష్టరు సెటిల్‌మెంటు చేయించుకొన్నారు అనితెలిసినది. ఆభూమి పిత్రార్జిత సంబంధమైనది దాని కొనుగోలుకు కొంత నా స్త్రీధనంకూడా యివ్వబడినది దానిమీద నాకు భరణం హక్కు కూడా వున్నది. నాకుమారునికి భాగం హక్కువున్నది. అతను సెటిల్‌మెంటుచేసినను, విక్రయములు చేసినను చెల్లనేరవు అని తెలియజేయుచున్నాను.

అమ్మిరెడ్డి సుబ్బమ్మ.

విశాఖపట్నం జిల్లాజడ్జివారి కోర్టులో
ఏ యస్. 169/72
కర్రి వీరభద్రుడు వగైరా —అప్పిలెంట్స్
ది దివాన్ సూర్యనారాయణ వగైరా —రెస్పాండెన్స్

నోటీసు 3 నుండి 9 వరకు

3) దీ దివాన్ వెంకటరత్నం W/o Late సూర్యనారాయణ సా॥ బోడవరం
4) జుత్తాడ సరోజిని W/o రామారావు
5) దీ దివాన్ రావ సూర్య వెంకటేశ్వరరావు 6) యీ సాంబశివరావు
7) యీ లక్ష్మి 8) యీ అన్నపూర్ణ
9) యీ రమాపతి సా॥ బోడవరం
—మైం॥గా॥తల్లి వెంకటరత్నం

శ్రీ వెల్లింట్లు మ॥ రా॥ శ్రీ బోడవరం డి. యం. సి. ఫైల్ ఓ. ఎస్. 32/71 రు తీర్పు పైన పై కోర్టులో అప్పీలు దాఖలు చేసినందున సదరు అప్పీలులో మీరు అప్పియర్ అయి వాదించుకొనుటకు తే 17-1-76దికి వాయిదా గాన మీరు వాయిదారోజున 11 గంటలకు పై కోర్టులో స్వయంగాగాని, అడ్వొకేటు గారి ద్వారాగాని అప్పియర్అయి మీకుగల ఆక్షేపణలు తెలియపర్చుకొనవలయును. అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
—డి వి. సుబ్బారావు అడ్వొకేటు

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో
నెల్లూరు సబ్‌కోర్టు ఐ.పి నెం. 15/68 రు.
దల్లా అంకయ్య-తండ్రి అంకయ్య వడ్డిపాలెం, వెమ్మారెడ్డిపాలెం మజరా కోవూరు తా॥ —యిన్‌సాల్వెంటు.

పై నెంబరు యిన్‌సాల్వెంటు తాలూకు బాకీలకు ఆయా క్రెడిటర్లు ఈ ఆఫీసులో దాఖలు చేసుకొన్న బాకీ యిజాఖపత్రములను యే క్రెడిటరు అయిన ఆక్షేపణలు చేయదలచిన అట్టి ఆక్షేపణలను ఈ ఆఫీసులో తే 15-2-76 దిలోగా దాఖలు చేసుకోవలయును.
—డి. చలపతిరావు, అఫిషియల్ రిసీవరు.

జిల్లావార్తలు

(లవపేజికొరవ)

పెళ్ళిని దా . శ్రీ కేసం సుందర రామ శర్మ మంత్రికి స్వాగతవక్తాన్ని సమర్పించగా శ్రీ వై వి. రత్నం నివేదిక చదివాడు. నెల్లూరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ రతిరామ్, శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం వివరించారు యువతీయువకులు స్వీయ కళా ప్రదర్శనం గావించారు; సంగీతం విని పించారు.

'జమీన్‌రైతు' విలేఖరి శ్రీ కేసరిసుందర రామశర్మకు, కవయిత్రి శ్రీమతి దర్భా భాస్కరమ్మకు కలెక్టరు అర్జునరావు చేతి మీదుగా సన్మానాలు జరిగాయి.

ధాన్యం మార్కెట్ దుస్థితి- పాపిరెడ్డి పెలిగ్రాం

ధాన్యం మార్కెట్ దుస్థితిగూర్చి రాజ్యసభ సభ్యుడు శ్రీ పెనుగొండ పాపిరెడ్డి ప్రధానికి ఒక పెలిగ్రాం యిచ్చాడు.

వరి వండించే రైతులు దుర్భర పరిస్థితిలో వున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకుకూడా ధాన్యం కొనేవాడులేడు. వుడ్ కార్పొరేషన్‌చేత కొనిందండి; లేక యితర మార్గాలు అన్వేషించండి; ఏదైనా, రైతు ఆందోళనను ఆపండి. ఖర్చులు పెరిగి, ఆదాయం తక్కువైన కారణంగా రబీ సీజన్‌లో పంట పెట్టడానికి రైతువుత్సాహం చూపడంలేదు

–ఇదీ పాపిరెడ్డిగారి పెలిగ్రాం. కేంద్ర మంత్రులు షిండే, బ్రహ్మానందరెడ్డి, సుబ్రహ్మణ్యంగార్లకుకూడా ఈ పెలిగ్రాంనకలు పంపారు. పాపిరెడ్డిగారొక్కరేకాదు; ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ. లు అందరూ తీవ్రంగా ఆందోళన చేయవలసిన క్లిష్ట పరిస్థితి.

రాపూరు తాలూకా పంటల పరిస్థితి

పంటలకు సంబంధించినంతవరకు వర్షాభావమైన గత సంవత్సరమే ఎంతోమేలని శాసనసభ్యుడు శ్రీ ఎ. వెంకటరత్నం నాయుడు వ్రాస్తున్నాడు. వేశనగ బత్తనవు ఖర్చుకూడా వచ్చేట్టులేదని, దీనిపైన అదనపు సెస్సు వున్నదని, వంట దిగుబడి తగ్గితే సెస్సు త్రోసిపేస్తామనే హామీని శాసనసభలో ప్రభుత్వం ఇచ్చిందని, అందువల్ల గ్రామకరణాలు దిగుబడిని సరిగా నమోదు చేయాలని వెంకటరత్నం గారు కోరుతున్నారు. బదారుపెరువులక్రింద తప్ప వరికూడా వండదని, అందువల్ల గ్రామాధికారి దీనినికూడా సరిగా అంచనా వేయాలని కోరుతున్నారు. జొన్న, మిరప కూడా వాతావరణం ప్రాతికూల్యంవల్ల, తెగుళ్ళవల్ల దెబ్బతిన్నాయని, ఆశించిన ఫలితం రాదని వెంకటరత్నం తెలియజేస్తున్నాడు. అధికారుల వంటల విషయంలో సరైన నివేదిక యిచ్చి రైతులకు వన్నులు, లేపిల బాధలేకుండా చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాడు.

రాపూరులో బ్యాంకి

రాపూరుకు మరొక బ్యాంకిశాఖ వచ్చింది; కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు విస్తరిస్తున్నది.

బ్యాంకి ఐదవశాఖ 27తేది నెల్లూరు బ్యాంకి సెక్రెటరి శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశాడు. గ్రామీణ సహకార సంఘాలద్వారా తమబ్యాంకు 2 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యవసాయరుణాలు యిచ్చిందని, ఇందులో 1 కోటి 60 లక్షలు సన్నకారు రైతులకు చెందిందని కృష్ణారెడ్డి వెల్లడించాడు. జాతీయమైన బ్యాంకులవలెనే శతాం అధికవడ్డీతో తమ శాఖలలోకూడా ఫిక్సెడ్ డిపాజిట్లు, సేవింగ్ డిపాజిట్స్, కరంట్ అకౌంట్లు ప్రవేశపెడుతున్నామని కూడా కృష్ణారెడ్డి చెప్పాడు.

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ముందడుగు వేస్తున్నందుకు సంతోషం.

గూడూరు కేసులో శిక్ష

తనభర్త హింసలు భరించలేక అమ్మగారింటికి గూడూరుకొచ్చి వుండిన జంధ్యం పెంచమ్మను, ఆమెభర్త మద్రాసువాసి కర్రాకొండయ్య గతజూలై 26రాత్రిద్రలో పొడిచాడని, ఆమె చావబోయి బ్రతికిందని కొండయ్యమీద పెట్టబడిన కేసును నెల్లూరు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ అద్దంకి హరి విదారించి, ముద్దాయికి మూడేళ్ళ కఠినశిక్ష విధిస్తూ 29 తేది తీర్పుచెప్పారు

ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అ.వ. ప్రా. శ్రీ పి వెంకటరత్నం, ముద్దాయికి ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ వి.వి. సుబ్బారెడ్డి వాదించారు

పాలచర్ల శ్రమదానం

గూడూరు కాలేజి విద్యార్థులు 60మంది పాలిచర్ల చెరువు మరమ్మత్తు పనిని చేపట్టారు. అవిశ్రాంత – రోగాలమీద యువకుల పోరాటం అనే పథకంక్రింద ఈకార్యక్రమాన్ని ఎన్నుకున్నారు. వరద కాల్వ గండిని పూడ్చడం, కాల్వకు మరమ్మత్తులు చేయడం వీరు చేయబోయేవని. ఈ కాల్వ బాగుపడితే 134 ఎకరాల మాగాణి దివ్యంగా పండుతుంది.

ఈ కార్యక్రమానికి 2 తేది జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. భాస్కరరావు ప్రారంభోత్సవం చేస్తూ, ఎన్. ఎస్. ఎస్. ద్వారా దొరికిన ఈ అపూర్వావకాశాన్ని సద్వినియోగంచేసుకుంటున్నందుకు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమానికి తన సాంకేతిక సహాయ సహకారాలుండగలవన్నాడు. కాల్వదిదవున్న వంతెనను వెడల్పు చేయగలమని చెప్పాడు.

సభకు లయన్–డాక్టరు సి. ఆర్. రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యానంతరం వుద్యోగాన్ని వెతుక్కోవడం కాకుండా, కష్టపడి పనిచేసి స్వతంత్ర జీవనం సాగిస్తూ, గ్రామాల అభివృద్ధికి పాటుపడ వలసిందిగా డాక్టరు రెడ్డి విద్యార్థులకు హితవు చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. గంగాధరం, ప్రోగ్రాం అఫీసరు శ్రీ కె. వి. రామసుబ్రహ్మణ్యం, వి డి ఓ శ్రీ కె సుందరసింగ్, తాలూకా పొరసంబంధాధికారి శ్రీ కె. శ్రీనివాసరావువుపన్యసించారు.

లయన్స్‌క్లబ్ పక్షంగాపాలిచర్లలో వైద్య సాహాయ్యం కల్పించేందుకు డాక్టర్ సి. ఆర్. రెడ్డి కార్యక్రమం చేపట్టారు 5 వేల రూపాయలతో స్వయంగా లయన్స్‌ప్రాథమికపాఠశాలతో ఎలిమెంటరీస్కూలు నిర్మించి యిచ్చారు. సి ఆర్. రెడ్డి సంపాదనలోనేకాదు, సద్వినియోగంలోకూడా ముందడుగు వేస్తున్నాడు. అభినందనలు.

చక్కెర పట్టుబడ్డారు!

వ్యాపారులు చెందవ సిన 17 బస్తాల చక్కెర బీకబిమార్గంలో వెంకటగిరి, తిరుపతి వగైరా బోట్టకు రవాణాకు సిద్ధంగా వుండగా రాపూరు కాసిద్దారు శ్రీ బి. వి. నరసింహారావు 25 తేది పట్టుకున్నారు. వ్యాపారిచ్చిన సమాధానంబిదనే పట్టుకోవడం జరిగింది.

పల్లెలకు రేషాయించే చక్కెరలో ఎక్కువభాగం ఈ విధంగా దుర్వినియోగమవుతున్నది.

పాలలో కల్తీ- శిక్షలు

పాలలో నగంసీళ్ళు కలిపి అమ్మినందుకు గుండ్లపాళెంవాసి పొంగూరు లక్ష్మయ్యకు 2 ఏళ్ళ శిక్ష, రూ 1000 లు జరిమానా; 32 శాతం నీళ్ళు కలిపి అమ్మినందుకు కాకుపల్లివాసి రామిరెడ్డి సుబ్బారామరెడ్డికి సంవత్సరం శిక్ష, రూ 1000 లు జరిమానా విధించారు, వెంకటగిరి మేజిస్ట్రేటు శ్రీ వి సుబ్రహ్మణ్యం.

మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వై ఏకాంబరం ఈ కల్తీకేసులు పెట్టాడు.

అసెంబ్లీ సంఘం

జిల్లా లేబొరేటరీ, లైబ్రరీ అసెంబ్లీ సంఘం ఒకటి 7 తేది ఏర్పడింది. అధ్యక్షుడుగా టి. వెంకటరావు (కోవూరు), వైస్‌ప్రెసిడెంటుగా ఎస్ వి. ప్రసాదరావు (వెన్నపల్లిపాళెం), సెక్రెటరీగా వి సాంబయ్య (దుత్తలపాళెం) కాయింటు సెక్రెటరీగా ఎం. చిట్టిబాబు (సూళూరుపేట), ట్రెజరర్‌గా ఎం. రామచంద్రయ్య (వెంకటగిరిపాళెం) ఎన్నుకోబడినారు.

ఒక అభాగ్యుడు!

రాపూరు సమితిలో కె బ్రహ్మయ్య అనే టీచరు 'వింతేశ'లో యింటికి పంపబడినాడట.



నాయుడుపేట రోటరీక్లబ్బు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెల్చి, రోటరీగవర్నర్ శ్రీమతి సతిమణి భాగీరథి చేత బహుమతి పొందుతున్న వదవ తరగతి విద్యార్థిని పెనుబల్లి సుమతి

ఉదయగిరి సంఘం

ఉదయగిరిలో ఉర్దు భాషాభివృద్ధికై ఏర్పడి ది. దానిపేరు అన్‌జుమన్ తరఖ్ ఉర్దు మహబూబ్‌బాషా అమీర్ ఎం. ఏ అధ్యక్షుడుగా, జమీర్ జిష్తాం ఫాఎల్ ఆడీట్ పాటిల్ కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25–00
6 మాసములకు	రు 13–00
అంతకు తక్కువకాలం	వంపబడదు.
విడివది	రు 00–50

పంచాంగం

వైకుంఠ ఏకాదశి

76 జనవరి 13తేది ముక్కోటి ఏకాదశి.

మకరసంక్రమణ ఉత్తరాయణ పుణ్యకాలం

భోగ్యభ్యంగనం

76 జనవరి 13 తేది రాత్రి నాలుగో ఝాము 3 గంటలకు, భోగిపేరుక మంట. అభ్యంగనస్నానం

మకర సంక్రమణ ప్రవేశం

76 జనవరి 14 తేది రాత్రి గం 10-30 లకు, రవి మకర ప్రవేశము, అనందున పగలు పుణ్యకాలార్హత లేదు.

పుణ్యకాలాచరణం

76 జనవరి 15 తేది సూర్యోదయం గం 6-30 ని మొదలు మధ్యాహ్నం గం 1-30 ల వరకు, ఉత్తరాయణ పుణ్యకాలము, స్నానదాన తర్పణాదులకు.

సంక్రాంతి పండుగలు

1976 జనవరి 14 భోగి, 15 సంక్రాంతి, 16 కనుమ.

జనవరి తిథులు

10	శని	నవమి	పూర్తి	
11	ఆది	నవమి	ఉ. 7-44	గం.వ.
12	సోమ	దశమి	ఉ. 9-30	,,
13	మంగళ	ఏకాదశి	ఉ. 10-32	,,
14	బుధ	ద్వాదశి	మ. 11-13	,,
15	గురు	త్రయోదశి	మ. 11-25	,,
16	శుక్ర	చతుర్దశి	మ. 11-04	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

కేంద్ర పెట్టుబడి సబ్సిడీ పథకం సౌకర్యాన్ని పొందడానికి

పారిశ్రామిక వేత్తలకు చక్కని అవకాశం

మీ పరిశ్రమకు సంబంధించిన పథకానికి ఒక ఆకారాన్ని ఇచ్చేముందు మొట్టమొదట మీరు చేయవలసినది– పరిశ్రమలశాఖలో మీ పేరు నమోదు చేసుకోవడం.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రత్యేకించబడిన ప్రాంతాలకు ★ కేంద్ర పెట్టుబడి సబ్సిడీ పథకం వర్తిస్తుంది. ఈ ప్రాంతాలలో ఎవరైనా ఒక పరిశ్రమను ప్రారంభించదలిస్తే వారికి పెట్టుబడిపై 15 శాతం సబ్సిడీ లభిస్తుంది.

ఇతర వివరాలు, దరఖాస్తులు మొదలైనవాటికి మీరు పరిశ్రమ ప్రారంభించదలచిన జిల్లాకు సంబంధించిన పరిశ్రమలశాఖ డివ్యూటి డైరెక్టరును సంప్రదించండి.

పరిశ్రమలశాఖ డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్.

★ శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్గొండ, వరంగల్, ఖమ్మం.

34/75-76. DIP Hydrabad Letter No. 1368/Advt./C 3/75

10% తగ్గింపు

అన్నిరకాల వస్త్రాలమీద

సంక్రాంతి

పండుగ సందర్భంగా

15-12-75 నుండి 15-1-76

★

ఈ అవకాశమును మా మిత్రులు, అభిమానులు

ఎల్లరు వినియోగించుకోవలసిందిగా

గోరుచున్నాము.

★

కామధేను శిల్క్ హౌస్

చిన్నబజారు :: నెల్లూరు.

Tel: 346

అర్జగడ్డ ముని మేజి కోర్టులో

ఓ. ఎస్. 75/74 ఇ. పి 346/75

వులుకు అబ్దుల్ రహిమాన్, కివెర్, అర్జగడ్డ కాలాకా —వాది డి. హో)

నుంకరి బుడ్డేసాబ్, సన్ ఆఫ్ గిడ్డె సాబ్, పోలారు,నంద్యాల తా॥-ప్రతివాది(డి.డి.)

ఈ నంబరు డిక్రీదారి ఖర్చుల్రింద ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని శే 4-2-76 దిన ఉదయం 11 గంటలకు పై కోర్టువారిఎదుట వబ్లిక్‌గా వేలం వేయబడును. కొనదలచిన సవాలుదార్లు వదరు వాయిదాదినంనాడయి సవాలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు :- నంద్యాల తాలూకా దిగువ కల గ్రామం పొలములోని ప్రతివాది తాలూకు స్థిరాస్థి-

1 వ బిట :- సర్వేనెం 1, యి 1-75 సెంట్లు, శేక 0.700 హెక్టారులు. చేలపేరు దిగువలపేను. [తూ] వేలంపల్లి వెంకట్నన్న తూమి. [ప] వేలంపల్లె దిన్న పురెడ్డిహుమి, [ఉ] యిడిగె సుబ్బయ్య తూమి [ద] నెం 2/1 రు గల తూమిర్లు.

2 వ బిట:- సర్వే నెం 131/2 పై య 5.00 సెంట్లు, శేక 2.00హె చేలపేరు నల్లచాగుచేను [తూ-వ] వాగు, [ఉ] బలవనూరు నుం మ్మతూమి, [ద] బ వనూరు పెద్దసుంకన్న తూమి.

3 వ బిట:- సర్వే నెంలు 2/1, య 2-60 సెంట్లు శేక 1.060 హెక్టాలు చేనిపేరు: వుట్టలాగుచేను పూర్తి.

ఈ ఆస్తిని 6-7-78 తేదిన 5000-00 రూపాయలకు నెం 1 కి నూటికి 0-50 పైసల ప్రకారం వడ్డితో యెలిశెట్టి వెంకట వుల్లమ్మపేర యీ ప్రతివాది వ్రాయించిన అయకం బాకీ లోపరది ఒకేలాటుగా యాలం చేయబడును.

—శ్రీశెట్టి ఓబులపతి,
వాది అడ్వకేటు - నంద్యాల.

వైతుసోదరులారా త్వరపడండి!

మీకు ప్రపంచబ్యాంకు స్కీములో

ట్రాక్టరు రానందులకు నిరుత్సాహముచెందనవసరములేదు

అదే పద్ధతులపై వెంటనే

మా

ఇంటర్ నేషనల్ ట్రాక్టరు

పొందవచ్చును.

ఈ పంటకాలమునకే వినియోగించుకొని లాభమును పొందవచ్చును

వెంటనే మా ఆఫీసులో కలసుకొని వివరములు తెలుసుకొని

లాభమునుపొందండి

గ్రామ్సు: Best Rice ఫోన్లు: ఆఫీసు 1049 రెసిడెన్స్: 765

M/s బాలాజీ ఏజన్సీస్ & ఇండస్ట్రీస్

ఉయ్యాలకాలువరోడ్డు - 15/529. ఆర్. ఆర్. స్ట్రీట్

నెల్లూరు-524001.



భారత్ డీసెల్ ఆయిల్ ఇంజన్

6, 8, 9-10 H. P.

తయారీ: భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ - విజయవాడ

డిస్ట్రిబ్యూటర్స్: భారత్ ఇంజనీరింగు కార్పొరేషన్ - నెల్లూరు

Phone : 332 Grams : Bharat

Bharat Engineering Corporation

SUBEDARPET ROAD :. NELLORE-1.

- 'నిపుణులైన ఇంజనీర్ల' పర్యవేక్షణలో తయారైనవి
- 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే' అప్రూవ్ కాబడినవి
- సులభముగా 'స్టార్ట్' చేయగలిగినవి
- తక్కువ 'ఇంధనం' ఎక్కువ 'మన్నిక'
- రెండువైపులా 'బేపర్ రోలర్' బేరింగులు బిగించిన మెయిన్ షాఫ్టు. సున్నితమైన నడత.
- 'స్పేరుపార్టు' లు అన్నియు రెడీగా దొరకును సంవత్సరం గ్యారంటీ

సంక్రాంతి శుభాకాంక్షలతో

—డిస్ట్రిబ్యూటర్స్—

భారత్, సెంచురీ ఆయిల్ ఇంజన్లు 6, 8, 10 H. P.

N. V. పంపులు (కప్లింగ్ – బెల్టు)

N. V. మోటార్లు, మోనోబ్లాకులు, సింగిల్ ఫేస్ మోటార్లు

భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

సుబేదారుపేటరోడ్డు :: నెల్లూరు-1.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore A. P.